కరీంనగర్ వార్త
గురువారం 15, సెప్టెంబర్ 2022 16 పేజీలు

## జాతీయ సమైక్యత వజ్రోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్
- 16న నిర్వహించే ర్యాలీ, భోజన ఏర్పాట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు



2వ పేజీలో...



# ఆగని శ్రమ దోపిడి

- సింగరేణిలో భరోసాలేని ఉద్యోగాలు
- మారని కాంట్రాక్టు కార్మికుల బతుకులు
- కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలతో చెలగాటం
- తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర

**రామగిరి- ప్రభాతవార్త:** కనీస వేతనాలు కూడా అమలుకాక కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారు. సింగరేణి సంస్థలోని కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 ఏళ్లు గడుస్తున్నా కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీ అలానే ఉండిపోయింది. సంస్థ అభివృద్ధి పథంలోకి, లాభాల్లోకి రావడానికి పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులు సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

2లో..

## జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, పోలీస్ శాఖ అధికారులతో కలిసి జాతీయ సమైక్యత వారోత్సవాల కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు.

2వ పేజీలో...

## పెట్రోల్ డబ్బాతో మహిళ నిరసన



- టిఆర్ఎస్ నేతలు ఇంటి నిర్మాణం ఆపుతున్నారని ఆవేదన
- తమకు న్యాయం చేయాలని వేడుకోలు

10వ పేజీలో...

## ప్రతి బిడ్డనూ సంరక్షించడమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర స్థాయిలో 12వేలకు పైగా కమిటీలు

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలోని బిడ్డలందరినీ సంరక్షించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ముఖ్యమంత్రి కేసీఆర్ పటిష్టం చేయడం జరిగిందని మంత్రి అన్నారు.




2వపేజీలో...

# ఆగని శ్రమ దోపిడి

మొదటి పేజీ తరువాయి

అయ్యినప్పటికీ వారికి సరైన వేతనాలు కానీ, ఆరోగ్య భద్రత కానీ ఉద్యోగ భద్రత కానీ ఇప్పటి వరకు అమలవ్వడం లేదు. ఇకా సమాన పని సమాన వేతనం ఇవ్వాలన్న హైకోర్టు ఉత్తర్వులు కూడా సింగరేణిలో అమలు కాకపోవడంతో వారు శ్రమ దోపిడి గురైతూనే, పోట గడవడం కోసం బరోసాలేని ఉద్యోగాల చేస్తూ దయనీయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

**తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర..:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరు తమవంతుగా కీలక పాత్రను పోషించారు. సకల జనుల సమ్మెలో సింగరేణి పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గోన్ని ఉద్యమానికి ఊపిరిలూది ఉద్యమాన్ని ఉవ్వెత్తున్న తమ బుజాలపై ఎత్తుకున్నారు. కొందరు ఆంధ్ర అధికారులు, ఆంధ్ర కాంట్రక్టర్ల కార్మికులను ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా బెదరకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉద్యమంను కొనసాగించారు. అదే సమయంలో సీఎం కేసీఆరన ఇచ్చిన సకల జనుల సమ్మెలో సింగరేని కాంట్రాక్టు కార్మికులు పాల్గోనకుండా విధులకు హాజరైతే సింగరేణిలో నిరవధిక సమ్మె కొనసాగేదికాదు,తెలంగాణ ఉద్యమానికి ఊపుచ్చేది కాదు, తెలంగాణ ఉద్యమ బిడ్డలయిన కాంట్రాక్టు కార్మికుల పట్ల అటు యాజమాన్యం, ఆటూ ప్రభుత్వ ఇప్పటికైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కనీస చట్టబద్దమైన హక్కులు కల్పించాల్సిన ఆవశ్యకథ ఉంది.

**కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలతో చెలగాటం:** నిషేదిత ప్రాంతాల్లో పనులు బంగారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణిలో 11 ఏరియాల్లోని సుమారుగా 23కు పైగా భూగర్భ, 19కి పైగా ఓపెన్ కాస్ట్లో 30 వేల మందికిపై కాంట్రాక్టు కార్మికులు సుమారుగా 42వేల మంది పర్మినేంట్ కార్మికులతో కలిసి సమారుగా కార్మికులతో కలిసి సమానంగా పని చేస్తున్నారు. వీరికి సమాన వేతనం, చట్టబద్దమైన హక్కులు కల్పిచకపోగా, వీరితో మైనింగ్ యాక్ట్ ప్రకారం నిషేదిత ప్రాంతాల్లో కాంట్రాక్టు కార్మికులతో పనులు చేయకూడదన్న నిభందనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలోతొక్కుతున్న యాజమాన్యం రోడ్డు అండ్ బిల్డింగ్ యాక్ట్ ద్వారా నిషేదిత ప్రాంతాల్లో పనులను కాంట్రాక్టు కార్మికులతో చేపట్టి ప్రాణాలతో సింగరేణి యాజమాన్యం చెలగాటం ఆడుతుందని, కాంట్రాక్టు కార్మికులు భూగర్భ గనుల్లో పనులు చేసే వీలు లేనప్పటికీ ఉత్పత్తి లక్ష్యంగా పని చేపిస్తున్నారని ఆయా కార్మిక సంఘాల నాయకుల నుంచి విమర్శలు గుప్పుమంటున్నాయి.

**అంసెబ్లీ సాక్షిగా అబద్దమాడిన కేసీఆర్:** 1991 సంవత్సరం నుంచి సింగరేణి పని కాంట్రాక్టు కార్మికులు చేస్తున్నారు. అయ్యితే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో ఏనాడూ కూడా కాంట్రాక్టు కార్మికులు సింగరేణి సంస్థలో లేరని ఒక్క ఆంధ్ర అధికారి కూడా అన్న దాఖాలు లేవు. కానీ బంగారు తెలంగాణ వస్తే తమ బతుకులు మారతాయని సీఎం కేసీఆర్ పోరాటంలో కీలకంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పోరాటం చేస్తే ఆ కార్మికుల కడుపుపై సీఆర్ కేసీఆర్ అంసెబ్లీ సాక్షిగా అబద్దమాడి కాంట్రాక్టు కార్మికుల కడుపును కొట్టారు.

**రూ.120 రూపాయల జీతం నుంచి పనులు చేస్తున్నాం:** సింగరేణిలో గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్నాం, రూ.120 రూపాయల జీతం నుంచి పనులను సింగరేణి పర్మినెంట్ కార్మికులతో కలసి సమానంగా చేస్తున్నాం అయిన ఇప్పుడు మాకు నికర రూ. 395 రూపాయల జీతం ఇస్తున్నారు. ఒక్కోసారి నెలలో 15 రోజుల పని కూడా దొరకదు, వచ్చిన జీతం పూటకు సరిపోదు. ఇకా పిల్లల పరిస్థితి ఎట్లో, నిత్యవసర సరకుల ధరలతో ఒక పూట తిని మరో పూట నీరు తాగా బతుకులను వెల్లదీస్తున్నాం. బంగారు తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు మారలే కాదా ఇకా కుంగి పోతున్నాం యాజమాన్యం, ప్రభుత్వం కాలం గడుపకుండా పనికి తగినన వేతనం ఇవ్వాలి..సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు,

**చట్టబద్దమైన హక్కులు కల్పించాలి**

**ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ వైవి రావు**



సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 2014లో ఇచ్చిన మాటకు కట్ట బడి కాంట్రాక్టు కార్మికులందరికి చట్టమద్దమైన హక్కులను కల్పించాలి, సింగరేణి సంస్థ లాభాల్లో నడుస్తుందంటు అందులో కాంట్రాక్టు కార్మికుల శ్రమకూడా ఉందని గ్రహించి వేంటనే వారికి హైపవర్ వేతనాలతో పాటు మిగిలిన చట్ట బద్దమైనా డిమాంగ్ల నెరవేర్చాలి. లేకుంటే సింగరేణిలోని కాంట్రాక్టు కార్మికుల హక్కుల సాధనకు మరో ఉద్యమంను చేపడుతాం, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ వైవి రావు.

# జాతీయ సమైక్యత వజ్రోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి మూడు రోజుల పాటు నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నూతన కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పోలీస్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్లతో కలిసి పాల్గొన్నారు. సిఎస్.సోమేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జిల్లాలో సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ 16న జిల్లాలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజక వర్గ పరిధుల్లో 15వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని, స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని ర్యాల విజయవంతం చేస్తామని తెలిపారు. ర్యాలీ అనంతరం భోనం ఏర్పాటు కోసం అవసరమైన మేర కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి కౌంటర్ వద్ద అధికారులకు బాధ్యత అప్పగించామని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టమైన బ్యారీ కేడ్లు ఏర్పాట్లకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిసిపి రూపేష్, జిల్లా అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులున్నారు.

# జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి



ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్యం వ్యవస్థలోకి అడుగుపెట్టి 70 సంవత్సరాలు పూర్తయిన సంధర్బంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 నుంచి 18 వరకు జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. కరీంనగర్ జిల్లాలో 3 రోజుల పాటు సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల కన్నా ఘనంగా నిర్వహించుకుందామన్నారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా 16న జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో నిర్వహించబోయే 15వేల మందితో ర్యాలీ, సమావేశం, భోజనం కొరకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, జనసమీకరణలో భాగంగా బస్సులతో పాటు ప్రైవేట్ వాహనాలను కూడా వినియోగించుకోవాలన్నారు. కరీంనగర్ జిల్లాలో ర్యాలీని అమరవీరుల స్థూపం నుంచి చర్చి, బస్టాండ్ ఇన్గేట్ నుంచి భగత్సింగ్ విగ్రహం మీదుగా అంబేద్కర్ స్టేడియం వరకు నిర్వహించాలని తెలిపారు. మూడు రోజుల కార్యక్రమం తెలంగాణ పోరాటనిరతిని, జాతీయభావం, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా కార్యక్రమాలు జరగాలన్నారు. 17 జాతీయ జెండా ఆవిష్కరణ 18 జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాలు స్వతంత్ర సమరయోధులకు, కవులు కళాకారులకు సన్మానం చేపట్టాలన్నారు. తెలంగాణకు ఒగ్గు కథ ద్వారా అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టిన మిద్దెరాములు కుటుంబ సభ్యులతో ఒగ్గు కథ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ భవనాలకు ట్రైకలర్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ ఆర్వి కర్ణన్ మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం చేయడంలో అధికారులు ముందుండాలని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గం వారీగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్లాల్, హుజురాబాద్, మానకొండూర్కు జడ్పీ సీఈవో ప్రియాంక, చొప్పదండికి డీఆర్డిఏ పీడీ శ్రీలతలను ప్రత్యేకాధికారులుగా నియమించడం జరిగిందన్నారు. కరీంనగర్లో ఆర్డీవో పర్యవేక్షిస్తారని తెలిపారు. ర్యాలీ కార్యక్రమానికి ప్రజలను తీసుకురావడానికి వాహనాలను సమకూర్చాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో చొప్పదండి, మానకొండూర్ ఎమ్మెల్యేలు సుంకెరవిశంకర్, రసమయి బాలకిషన్, మేయర్ వై.సునీల్రావు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, నగర పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు జివి శ్యాం ప్రసాద్లాల్, గరిమా అగర్వాల్, జడ్పీ సిఈవో ప్రియాంక, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్ తదితరులున్నారు.

# ప్రతి బిడ్డనూ సంరక్షించడమే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

మహిళా శిశు సంక్షేమశాఖ ఆద్వర్యంలో గ్రామ స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీల పాత్రపై బుధవారం కలెక్టర్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశంలో సర్పంచులు, ఎంపిపిలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్కుమార్, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్లతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా దయాకర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను పటిష్టం చేయడం మాత్రమే కాకుండా, అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే నియమించిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనన్ని గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యార్థిపై 1.25 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందని, వసతి గృహాల్లోని పిల్లలకు నాణ్యమైన బోజనం బట్టలు కోసం ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. పట్టణాలు, గ్రామాల్లో పిల్లలతో బిక్షాటన చేయిస్తున్న వారిపై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెసిడెన్సీ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు విధ్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్య కొరకు వందేమాతరం స్వచ్ఛంద సంస్థ



ద్వారా పిల్లలకు చదువు చెప్పించడంతో వారు ఉన్నతస్థానాలకు ఎదిగారని, వారి సంపాదనలో 50 శాతం స్వచ్ఛంద సంస్థలకు చేయూతనందిస్తున్నారని పేర్కొన్నారు. ఐకెపిల సమన్వయంతో గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున బాలల పరిరక్షణ కమిటీలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం బాలల పరిరక్షణ కమిటీ విధులకు సంబంధించిన కరదీపికను, పోషణ అభియాన్కు సంబంధించిన పోస్టర్ను మంత్రి గంగుల కమలాకర్తో కలిసి ఆయన ఆవిష్కరించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బృందాధర్, కమిటీ సభ్యురాలు హనుమాన్ల శోభారాణి, తెలంగాన ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, కలెక్టర్ ఆర్వి కర్ణన్, అదనపు కలెక్టర్లు శ్యాం ప్రసాద్లాల్, గరిమ అగర్వాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, ట్రైనీ కలెక్టర్ లెనిన్, వాట్సల్ టొప్పొ, సిడబ్ల్యూసి చైర్మన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఏసిపి మదన్లాల్, డిసిపివో శాంత పాల్గొన్నారు.

# బీఎస్పి కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

**మంత్రుల కాన్వాయ్ను అడ్డుకున్న వైనం**

**గురుకుల విధ్యార్థుల సమస్యలు పరిష్కారానికి డిమాండ్**

**కలెక్టరేట్ ఎదుట ఆందోళన, అరెస్టు**

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** గురుకుల పాఠశాల సమస్యలపై బహుజన్ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన ఉద్రిక్తపరిస్థితులకు దారితీసింది. కలెక్టరేట్లో సమావేశాలకు హాజరైన మంత్రులు కలెక్టరేట్ ప్రధాన ద్వారం గుండా బయటకు వస్తున్న క్రమంలో అప్పటికే ధర్నా చేస్తున్న బిఎస్పి కార్యకర్తలు ఒక్కసారిగా వారి కాన్వాయ్కు అడ్డుతగిలేందుకు యత్నించారు. ప్రభుత్వానికి



వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంత్రుల కాన్వాయ్ మీదకు దూసుకెళ్లేందుకు బిఎస్పి కార్యకర్తలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు కార్యకర్తలకు తోపులాట జరిగి ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. దీంతో పోలీసులు బిఎస్పీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్కు తరలించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకుల విధ్యార్థుల జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. సొంత భవనాలు, బోధన సిబ్బంది లేక, కనీసం మరుగుదొడ్లు శుభ్రం చేసేవారు లేకపోవడం, ప్రహారీ గోడలు లేక గురుకులాల విధ్యార్థులు కలుషిత ఆహారంతో, పాము కాట్లతో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అనేక మంది విధ్యార్థులు అవస్థలు పడుతుంటే కెసిఆర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గురుకులాల కార్యదర్శిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ ఉండగా నాణ్యమైన విద్య, భోజన వసతులు ఉండేవని, ఆయన రాజీనామా చేశాక గురుకుల విధ్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సినీ తారలు మరణిస్తే పరామర్శలకు వెళ్లే నాయకులకు గురుకులాల విధ్యార్థులు మరణిస్తే రాకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో పూర్తిస్థాయిలో ఆర్సివోను నియమించాలని, గరుకులాలకు పక్కా భవనాలు, నాణ్యమైన భోజనం అందించాలని, మరుగుదొడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. బిఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, నార్త్జోన్ మహిళా కన్వీనర్ అక్కనపెల్లి శిరీష, జన్ను స్వరూప. మేకల రవీందర్, కొంకటి శేఖర్, లింగయ్య, బదుగు నరేష్, నలువాల జమున, మీసాల సుజాత, తిరుపతి, బోనగిరి ప్రభాకర్, అస్తపురం మధు, మంద బాలయ్య తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు కృషి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలల బలోపేతనికి ప్రభుత్వం కృషి చేస్తుందని టిపిటిడిసిఎల్ చైర్మన్ గూడురి ప్రవిణ్ అన్నారు. బుధవారం రాజీవ్‌నగర్ పాఠశాలలో వంటగది, భోజన శాల నిర్మాణంకు టిపిటిసిఎల్ చైర్మన్ గూడురి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రవిణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 7289 కోట్ల రుపాయాల నిధులు కేటాయిస్తూ మన ఊరు మన బడి కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగిందన్నారు. రాజీవ్ నగర్ జడ్పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలకు మంజురైన 50లక్షల రుపాయల నిధులతో వంటశాల గది, భోజన శాల గది, ప్రహరి గోడ, టాయిలెట్స్ నిర్మాణం వంటి మౌళిక వసతులకు కల్పన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించుకుని పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేల కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, టిఆర్‌ఎస్ పార్టి జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, టిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కార్యదర్శి మాన్య రవి, గొల్లపల్లి బాలయ్య, వార్డు కౌన్సిలర్ ఒగ్గు ఉమా, రాజేశం, వెల్దండి దేవదాస్, సినియర్ సామల దేవదాస్, హరిష్, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌కు అంబేడ్కర్ పేరే సరైంది

*తిమ్మాపూర్, ప్రభాతవార్త :*



నూతన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ పేరు పెట్టడమే సరైందని టీఆర్‌ఎస్ దళిత సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. తిమ్మాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత సంఘం నాయకుడు వంతడుపుల సంపత్ మాట్లాడారు. దేశ అదునిక రాజకీయాల్లో అంబేడ్కర్‌ని మించిన గొప్ప వ్యక్తి, మహానుభావుడు ఎవరూ లేరన్నారు. ప్రజాస్వామ్య అత్యున్నత రూపమైన పార్లమెంటు నూతన భవనానికి రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, సామాజిక సమానత్వం కొరకు ఎనలేని కృషిచేసిన మహానీయుడు, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టడం సముచితంగా ఉంటుందని వివరించారు. దళితుల అభ్యున్నతికి కృషి చేస్తూ, దళితుల జీవితాల్లో వారి ఆత్మగౌరవం నిలబడే విధంగా దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు పంచుతున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు కనకం రాములు, పారునంది జలపతి, దుర్గం అశోక్, అసోద శ్రీనివాస్, బోయిని తిరుపతి, గోదారి కనుకయ్య, సముద్రాల మల్లేశ్, గోదారి సంతోష్, దుర్గం రాయమల్లు, దుర్గం సంపత్, మేకల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో అన్నపై తమ్ముడు కత్తితో దాడి

*జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :*



కుటుంభ కలహాలతో అన్నపై తమ్ముడు కత్తితో దాడి చేసిన ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో బుదవారం చోటు చేసుకుంది. పట్టణంలోని మంచినీళ్ల భావి సమిపంలో ఇద్దరు అన్నదమ్ములు జంగిలి సంతోష్, గణేష్‌లు నివశిస్తున్నారు. కొంత కాలంనుండి వీరి ఇద్దరి మద్య ఆస్థితగాదాల గొడవలు జరుగుతున్నాయి. కాగా బుదవారం సాయంత్రం గణేష్ తన అన్న సంతోష్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ సంతోష్ ను జగిత్యాల ఏరియా అసుపత్రికి తరలించి చికిత్స అందించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైద్రాబాద్‌కు తరలించారు. దాడి విషయమై పూర్తివివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## టిపిటిడిసి చైర్మన్ కలిసిన బిసి సంఘం నాయకులు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



తెలంగాణ పవర్‌లూం టెక్‌టైల్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడురి ప్రవిణ్‌ను బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు బుదవారం కలిసి పుష్పగుచ్చాం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం బిసిలకు పెద్ద పీట వేస్తుందని పర్శ హన్మాండ్లు అన్నారు. ప్రవిణ్ కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్ల రవిగౌడ్, కందుకూరి రామగౌడ్, యశ్వంత్, రవీందర్, వెంకటేశం, అనిల్, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా భోనాల పండుగ

### భోనం ఎత్తిన బిజెపి నాయకులు డా.శైలేంధర్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లాలోని జగిత్యాల గ్రామీణ మండలంలో గల స్థానిక తాటిపల్లి గ్రామంలో బుధవారం పెద్దమ్మ తల్లి భోనాల పండుగ ఉత్సవాల సంద ర్భంగా జగిత్యాల నియోజ కవర్గ బిజెపి నాయ కుడు డా.శైలేంధర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి భోనం ఎత్తుకొని భోనం మోక్కు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి అమ్మవారి దయ కృప కరుణ కటాక్షలతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి రాష్ట్రం, భారతదేశం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు స్థానికి గ్రామ ఎంపిటిసి సభ్యుడు పూదరి శ్రీనివాస్, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు, పెద్ద ఎత్తున మహిళలు, బిజెపి, బిజెవైయం నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం మొండి వైఖరిని విడనాడాలి

### - 6వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

*గోదావరిఖని, ప్రభాతవార్త.*




కాంట్రాక్టు కార్మికుల విషయంలో సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు అన్నారు. కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరుకుంది. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి శివాజీనగర్, మేదరీ బస్తీ, కల్యాణ్ నగర్, లక్ష్మినగర్‌ల మీదుగా వందలాది మంది కాంట్రాక్టు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో మానవహారం చేపట్టారు. కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, తెరాసా సీనియర్ నేత పాతపల్లి ఎల్లయ్య కార్మికులు చేపడుతున్న సమ్మెకు మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు వేల్పుల కుమారస్వామి, తోకల రమేష్, యాదగిరి సత్తయ్య, ఈ.నరేష్, మద్దెల శ్రీనివాస్ మాట్లాడారు. 6వ రోజు సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేసిన కార్మికులకు విప్లవాభినందనలు తెలిపారు. ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తుంటే అక్రమంగా అరెస్టులు చేయించడం సరికాదని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ కుట్రలను భగ్నం చేసి హైదరాబాద్‌కు వేలాది మంది కార్మికులు చేరుకొని ర్యాలీని జయప్రదంచేశారని అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. నాయకులు బి.లింగయ్య, సిహెచ్.ఉపేందర్, కె.మొగిలి, కె.శంకర్, సదానందం, రాజేందర్, మధునమ్మ, స్వప్న, మరియమ , కొమురయ్య, మధు, రాధిక, కొమురమ్మ, కోట వెంకన్న, మల్లీశ్వరీ, భాగ్య, వినోద, వసంత తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఓవర్‌లోడ్‌తో వెలుతున్న ఇసుకలారీలను పట్టుకున్న పోలీసులు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



నిబంధనలకు విరుద్దంగా ఇసుక లారీలు ఓవర్‌లోడుతో వెలుతుండగా బుధవారం మంథని సిఐ సతీష్ వాటిని పట్టుకుని సీజ్ చేశారు. మండలంలోని అడవి సోమన్ పల్లి కమర్షియల్ ఇసుక క్వారీ నుండి ఓవర్‌లోడ్‌తో వెలుతున్న ఇసుకలారీలు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకున్నారు. అధికలోడ్‌తో ఇసుకను తరలించటంతో రోడ్లు దెబ్బతింటునా న్నయని అదేవిదంగా అధికస్పీడ్‌తో వెళ్లటంతో అనేక మంది ప్రాణాలు గాలిలోకలుస్తున్నాయని ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు. సీజ్‌చేసిన మూడు లారీలను మైనింగ్ అధికారులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



జిల్లా పౌర సరఫరాల ఆధికారి జగిత్యాల ఆదేశాల మేరకు పక్కా సమాచారం మేరకు పట్టణంలోని అర్బన్ కాలనీ వెనుకలో కొమొరెడ్డి తిరుపతి రెడ్డికి చెందిన రామేశ్వర కోళ్ళ ఫారంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 35 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను ఆధికారులు బుధవారం దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి దాడుల్లో సూపరిండెంట్ ఆధికారి శ్రీనివాస్, సివిల్ సప్లయి డిటి ఉమాపతి, సివిల్ సప్లయి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్‌లు పాల్గొన్నారు.

**వాహనాల తనిఖిల్లో...**

జిల్లా పౌర సరఫరాల ఆధికారి జగిత్యాల ఆదేశాల మేరకు పక్కా సమాచారం మేరకు పట్టణంలోని నిజామాబాద్ హైవేపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అక్రమంగా వాహనంపై రవాణా చేస్తున్న 2.5క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. కాగా బియ్యంను అక్రమంగా రవాణా చేసిన వాహనం టివిఎస్ ఎక్స్‌ఎల్ టిఎస్16 ఇయు 9491ను స్వాధీనం చేసుకుని వాహనదారునిపై 6ఎ కేసు నమోదు చేశారు.

## మడిపల్లిలో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

*ప్రభాతవార్త, జమ్మికుంట :*



బాలవికాస స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆదిత్య మల్టీ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ చెరుప ఆమని రెడ్డిల ఆధ్వర్యంలో 290 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ఆదిత్య మల్టీ స్పెషాలిటీ పేదల పాలిట వరంగా మారి, పేద ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలను నిర్వహించి మందులను అందజేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు ప్రభల కుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, పాలకవర్గ సభ్యులు, బాలవికాస ప్రధాన కోఆర్డినేటర్ సులోచన, కోఆర్డినేటర్‌లు సంధ్య, సరోజన, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఆగని సింగరేణి కార్మికుల సమ్మె

### జీయం కార్యాలయం ముందు ధర్నా

రామగిరి-ప్రభాతవార్త

సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల చట్టబద్ధమైన హక్కుల సాధనలో భాగంగా జేఏసీ ఆధ్వర్యంలో చేపటిన నిరవధిక సమ్మె ఆరోరోజు కొనసాగింది. బుధవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావుతో పాటు కాంట్రాక్టు కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశమైన కార్మికులు సమ్మెలో భాగంగా నిత్యం చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. అనతరం ఆర్జీ3 జీయం కార్యాలయం వద్దకు వెళ్ళి ధర్నా నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న



కార్మికుల హక్కుల సాధనలో భాగంగా జేఏసీ ఆధ్వర్యంలో చేపటిన నిరవధిక సమ్మెను యాజమాన్యం విచ్ఛిన్నం చేయడంకు పూనుకోవడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే మరో చోట పలు కార్యలయాల్లో పని చేస్తున్న ప్రైవేట్ కార్మికులను తీసుకొచ్చి పనులను చేయించడం చేస్తుందని ఆరోపించారు. వెంటనే అలాటి కుట్రలకు పాల్పడటం మనుకోవాలని హెచ్చారించారు. అదే విధంగా అధికారులు కూడా కాంట్రాక్టు కార్మికులకు కల్పించాల్సి చట్టబద్ధమైనా హక్కు సాధనకు తమ వంతుగా సహకారం అందించాలని నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు యాజమాన్యంతో చర్చించాలని వినతిపత్రంను ఎస్ఓటూ జీయం గుంజపడిగె రఘుపతికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల జేఏసీ నాయకులు ఆకుల వెంకన్న, బుర్ర తిరుపతి, కొమురయ్య, మాజీ ఎంపిటీసీ మూల్కూరి శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు మనోజ్, బానయ్య, సతీషన, రజిత, తదితరులున్నారు.

## క్రీడాకారులకు సమస్యను పరిష్కరించినందుకు సన్మానం

రామగిరి-ప్రభాతవార్త



ఇటీవలే సింగరేణి సంస్థ క్రీడాకారులకు సంబంధించిన స్పోర్ట్స్ సర్కులర్ విడుదల చేసింది అందులో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసిన టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డిని క్రీడాకారులు సన్మానించారు. బుధవారం సెంటినరీ కాలనీలోని టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డిని కలిసిన ఆర్జీ3, ఏపిఎ క్రీడాకారులు ఇటీవలే సంస్థ నుంచి స్పోర్ట్స్ సర్కులర్ విడుదల చేశారు. అయ్యితే ఈ స్పోర్ట్స్ సర్కులర్‌లో ఉన్న కొన్ని నింబంధనలు క్రీడాకారులకు అన్యాయం జరిగే విధంగా ఉండటంతో వారు ఆయన దృష్టి తీసుకెళ్ళారు. ఈ క్రమంలో స్పోర్ట్స్ సర్కులర్ విడుదల చేసిన స్పోర్ట్స్ మేనేజర్‌తో చర్చించి క్రీడాకారులకు అన్యాయం జరిగే ఉన్న కొన్ని నింబంధనలను తొలగించి నూతన స్పోర్ట్స్ సర్కులర్ విడుదలకు కృషి చేసిన సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భూస వెంకటేశ్వర్లు, బొడ్డు వినయ్, గండి శ్రీను, సుమన్, శేషగిరి, శంకర్, చారి, మల్లి, ముకేష్ తదితరులున్నారు.

## ఆనారోగ్యంతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాచిడి సత్యనారాయణగౌడ్ (58) ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. మాచిడి సత్తయనారాయణ గౌడ్ అలియాస్ డ్రైవర్ సత్తెన్న మృతితో కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. అదేవిదంగా మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీలో బిసి నాయకునిగా ముందుకు సాసగుతున్న సత్యనారాయణ గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీలో బిసి విభాగానికి తీరని లోటని మంథని నియోజకవర్గం బిసిసెల్ ఇంఛార్జీ గోటికార్ కిషన్ అన్నారు. సత్యనారాయయణ మృతి కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. అదేవిధంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు.

## కాంగ్రెస్‌లో చేరిన రాఘవాపూర్ టీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీ భవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన, స్థానిక ఎమ్మెల్యే అవినీతికి విసుగు చెంది కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు నాయకులు తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో రాఘవాపూర్ మాజీ సర్పంచ్ అనిశెట్టి కుమారస్వామి, ఎంజాల నరేందర్, కనుకుల్ల సదయ్య, బూర్ల సూర్యకుమార్, కుమ్మరి శంకరయ్య, బూర్ల సత్యనారాయణ రావు, తాడిశెట్టి రాజమౌళి, దగ్గుల రాజేందర్, ఒజ్జ రవి, చంద శ్రీకాంత్, కొమ్ము శ్రీనివాస్, కనుకుల్ల శ్రావణ్, సంపత్ తదితరులున్నారు.

## పార్టీ మారినా, కల్వకుంట్ల ప్రేమ మారదు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



టిఆర్ఎస్ పార్టీలో కొనసాగి ఇటీవల బిజెపి పార్టీలో చేరిన మల్లాపూర్ మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామానికి చెందిన బద్దం శంకర్‌రెడ్డి ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు వెంటనే స్పందించి మెరుగైన వైద్యం నిమిత్తం చెల్మెడ ఆనందరావు ఆసుపత్రి యాజమాన్యంతో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. శంకర్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించి ఆప్త మిత్రుడు బద్దం శంకర్‌రెడ్డికి మంచి వైద్యం అందించవలసిందగా ఆసుపత్రి యాజమాన్యంను ఎమ్మెల్యే కోరారు.

## హైదరాబాద్‌కు మణిహారం అంబేద్కర్ విగ్రహం

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని రూరల్ - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ఏర్పాటు చేయటం తెలంగాణకే మణిహారంగా ఈ విగ్రహం ఏర్పడనున్నదని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ గార్డెన్స్ వద్ద నిర్మిస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ పనులను రాష్ట్ర ప్రజాప్రతినిధుల బృందంతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధానిలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి కేంద్రప్రభుత్వం అంబేద్కర్ పేరు పెట్టాలని ఆయన అన్నారు. మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, సత్యవతిరాథోడ్, టీఎస్ఐఐసి దాస్యం వినయ్ బాస్కర్, విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యేలు దాసరి మనోహార్‌రెడ్డి , గువ్వల బాలరాజు, రాజయ్యతో పాటు ప్రజాప్రతినిదులు ఉన్నారు.

## బిజెవైఎం ఆద్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాలతో వాహన ర్యాలీ

కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా చేపట్టినందుకు సంఘీభావం తెలుపుతూ భారతీయ జనతాపార్టీ యువమోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ నియోజకవర్గంలో జాతీయ జెండాలతో భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బిజెవైఎం కరీంనగర్ జిల్లా ఇంచార్జి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మర్రి సతీష్ కుమార్‌లు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు చమరగీతం పాడి స్వేచ్ఛ స్వాతంత్రాలను పొందిన సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ ప్రజలకు ముమ్మాటికి విమోచన దినమేనని, నిజమైన తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవమన్నారు. రజాకార్ల వారసులు ఎంఐఎం పార్టీ కనుసన్నల్లో నడిచే టిఆర్ఎస్ ప్రభుత్వం విమోచన దినోత్సవ వేడుకలను జరుపకపోవడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే అధికారికంగా విమోచన వేడుకలను నిర్వహించడానికి తగిన చర్యలు చేపట్టిందన్నారు. కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు జశ్వంత్, ఎలుకపెల్లి రమేష్, అనిల్, సతీష్, ప్రశాంత్, మాసం గణేష్, తోట అనిల్ తదితరులున్నారు.

## డిగ్రీ ప్రవేశ ధరఖాస్తు తేది పొడిగింపు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2022-23 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ డిగ్రీతో మొదటి సంవత్సరం అడ్మిషన్ల ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 15 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీలక్ష్మి, కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు, ఐటిఐ విద్యార్థులు డిప్లొమా విద్యార్థులు టిఎస్ ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేపించి రశీదు పొందాలని తెలిపారు. ముఖ్య సమాచారానికై స్టడీ సెంటర్ నెంబర్ 7382929755 లో సంప్రదించాలని సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతరమేష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రజలు విషజ్వరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతరమేష్ అన్నారు. బుధవారం పదకొండవ వార్డు సందర్శించి ఇంటింటా తిరుగుతూ విషజ్వరాలు రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు ప్రబలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీరు ఇతరత్రా నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని వివరించారు. పలువురి గృహాలలో నిలువ ఉన్న మురికి నీరు పాత వస్తువులను పరిశీలించి వాటిని తొలగించారు. అనంతరం దోమల నివారణ అవి అభివృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తంగా ఉండి రుగ్మతలు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ రెవెల్లి తిరుపతి, కో-ఆప్షన్ సభ్యులు సాజిద్‌మెహ్మా, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంతఖర్చులతో వీధిలైట్ల ఏర్పాటు

### -బిరుదును అభినందిస్తున్న కాలనీ ప్రజలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డులో పూసాల రోడ్డు, స్వప్నకాలనీ బోర్డు దగ్గర నుండి సాయిబాబాగుడికి వెళ్లే రోడ్డులో వీది లైట్ల సమస్య ఉందని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణకు తెలుపగా వెంటనే స్పందించిన వారు సొంత ఖర్చులతో, సర్వీస్ వైర్లను, వీధిలైట్లను సిబ్బందిచే అమర్చారు. ఈ సందర్భంగా సమతరాధాకృష్ణ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తనకు తక్షణమే ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే అప్పటికప్పుడు పరిష్కరిస్తానని, కాలనీలో కొన్నిచోట్ల సీసీ రోడ్లు లేవని తప్పకుండా వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాల్గవ వార్డు ప్రజలు వారిని అభినందించారు.

# టిఆర్ఎస్ నియంత పాలనకు బిజెపి చరమగీతం పాడుతుంది

**- ప్రశ్నించే గొంతులను నొక్కుతున్న కెసిఆర్**

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**

*మంథని - ప్రభాతవార్త*



అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా ప్రశ్ని ంచే గొంతులు లేకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక నియంతలా వ్యవహారిస్తున్నాడని రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడటానికి బిజెపి సిద్ధంగా ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. బుధవారం మంథనిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల నుండి మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను సస్పెండ్ చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం తప్పులను ఎండగట్టే ప్రతిపక్ష నాయకులను అసెంబ్లీలో లేకుండా ప్రభుత్వం కుట్రపన్నుతుందన్నారు. సభ్యుని వివరణ కూడ తీసుకోకుండా ఏకపక్షంగా సభనుండి సస్పెండ్ చేయటం సిగ్గుచేటన్నారు. అదేవిధంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం అసెంబ్లీ ముట్టడిని చేపట్టిన విఆర్ఏలపైన లాఠీచార్జీ చేయటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికులు, ప్రైవేట్‌టీచర్లు, రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేక పోతుందన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలను పరిష్కరించని కెసిఆర్ దేశ రాజకీయాలు చేయటానికి సిద్ధం కావటం హస్యాస్పదం, అదేవిధంగా రాష్ట్రంలో రైతుల చనిపోతే వారికి నష్టపరిహారం ఇవ్వకుండా పక్క రాష్ట్రాలరైతులకు పరిహారాలు అందించటం విడ్డూరమన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఎందుకు జరపటం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఆరాచకానికి బిజెపి ఎమ్మెల్యేలు బయపడేది లేదన్నారు. ఈనెల 16న మంథని నియోజకవర్గంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్,ప్రధానకార్యదర్శి సబ్బని సంతోష్, వీరబోయిన రాజేందర్, నాయకులు చిలువేరి సతీష్, నాంపల్లి రమేశ్, భోగోజు శ్రీనివాస్, కాసర్ల సూర్య, దాసరి శ్రవణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**-బిఎస్పి జిల్లా ఇంచార్జి లింబాద్రి**

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి, న్యాయవాది పుప్పాల లింబాద్రి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీలో పార్లమెంట్ భవనానికి డా.అంబేద్కర్ పేరు పెట్టాలని తీర్మానించడం సంతోషకరమేనని కానీ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న సచివాలయానికి డా.అంబేద్కర్ పేరు పెట్టాలని సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే అంబేద్కర్ విగ్రహాన్ని గత 8సం.ల నుండి ఏర్పాటు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇప్పటిదాకా ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల విఆర్ఎలు చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని కార్యక్రమంలో విఆర్ఎలను పోలీసులు చితకబాదడం విచారకరమని అలాగే వెల్లుల్ల గ్రామానికి చెందిన విఆర్ఎ సంధ్య పోలీసులు ఇష్టం వచ్చినట్లు చితకబాదారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిఎం విఆర్ఎల సమస్యలను పరిష్కరించి మృతి చెందిన విఆర్ఎలకు ఎక్స్‌గ్రేషియా రూ.50లక్షలు ప్రకటించాలని సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు గుజ్జరి ప్రకాష్, గోరుమంతుల ప్రభాకర్, తాండ్ర నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణ లక్ష్యం

**: విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్**

*మేడిపల్లి, ప్రభాతవార్త*



రైతులు ప్రమాదాల బారిన పడకుండా మోటార్లకు కెపాసిటర్ ఖచ్చితంగా అమర్చుకోవాలని విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహన్ అన్నారు. మండలంలోని మన్నెగూడెం విద్యుత్ సెక్షన్ కార్యాలయ పరిధిలో విద్యుత్ నియంత్రిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఖచ్చితంగా అమర్చుకోవాలని ప్రమాదాల బారిన పడకుండా విద్యుత్ భద్రత సూచనలుపాటించాలని సూచించారు. ఆటోమేటిక్ వాడటం వలన నియంత్రణ ఉంటుందన్నారు. వీరి వెంట జగిత్యాల విద్యుత్ శాఖ వేణుమాధవ్, ఏడీఈ రఘుపతి, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్‌దేవి హరిప్రసాద్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ భాష హిందీ దినోత్సవ వేడుకలు

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*



పట్టణంలోని వెంకట్రావుపేటలోని యుపిఎస్ పాఠశాలలో జాతీయ భాష హిందీ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కాగా హిందీ లిఖిత పరీక్ష పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి కాయితీ హర్షిత్, ద్వితీయ బహుమతి గోపిడి పల్లవి, తృతీయ బహుమతి రిత్విక, హిందీ బాల్ గీత్ పోటీలో ప్రథమ బహుమతి సంఘర్షణ్, ద్వితీయ బహుమతి సాహిత్య, తృతీయ బహుమతి పల్లవిలు పొందగా ఇంచార్జి హెడ్‌మాస్టర్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు అల్లకట్ల సత్యనారాయణ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ విశ్వభాషగా, జాతీయ భాషగా, భారత రాజ్యాంగం ద్వారా గుర్తింపు పొంది, దేశంలో ప్రపంచంలో ఆధికంగా మాట్లాడే, అర్థం చేసుకునే భాష హిందీ అని భారతదేశంలో హిందీ ద్వారా భిన్నత్వంలో ఏకత్వం శాంతి, సమానత్వం పెంపొందుతాయని తెలిపారు.

## ఉత్తమ కోర్టు కానిస్టేబుల్‌గా సురేష్

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ కోర్టు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కండ్లే సురేష్‌కు ప్రశాంసపత్రాన్ని జగిత్యాల జిల్లా ఎస్పీ సిందూశర్మ అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మేడిపల్లి పోలీసు స్టేషన్‌లో పనిచేస్తూ మేడిపల్లి కోర్టు కానిస్టేబుల్‌గా పనిచేశారు. బదిలీలో భాగంగా గత కొన్ని నెలల క్రితం కోరుట్ల పోలీసు స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఆయన మళ్లీ కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సురేష్ కోర్టు కానిస్టేబుల్ కాకుండా సివిల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ అధికారుల వందనాలు పొందుతున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి జిల్లా ఎస్పీ, పై అధికారులు తనకు ఉత్తమ సేవకు గానూ ప్రశాంసపత్రాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తాను వృత్తినే దైవంగా భావించి సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి, జగిత్యాల డీఎస్పీ ప్రకాష్, ఎస్సై శ్యామ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత లర్నర్స్ పాఠశాలలో ఘనంగా హిందీ దివస్

*కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:*



నగరంలోని పొన్నం కాంప్లెక్స్‌లోని పారమిత లర్నర్స్ పాఠశాలలో హిందీ దివస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీకర్ ప్రముఖ హిందీ కవి కబీర్‌దాస్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా పాఠశాల విధ్యార్థులు హిందీ బాష ఆవశ్యకతను తెలియజేస్తూ పాటలు, నృత్యాలు, ఉపన్యాసాలతో అలరించారు. అంతకు ముందు హిందీ బాష ప్రాముఖ్యతను తెలియజేస్తూ విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కాగా గెలుపొందిన విధ్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు. ఈ సంధర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్.ఇ ప్రసాదరావు హిందీ బాష ఔన్నత్యాన్ని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీకర్, హిందీ అధ్యాపకులు బి.బి. దయవాల్కర్, ఎండి సాజిద్, ఉపాధ్యాయులు, విధ్యార్థులున్నారు.

## ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో శిక్షణాతరగతులు

*కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోనల్ వర్క్‌షాప్ ఆద్వర్యంలో బుధవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. సంస్థ ఆర్థిక స్థితిగతులను, క్రమశిక్షణ, రెవెన్యూ పెంపు మార్గాలు, బస్సుల మెయింటెనెన్స్, విడిభాగాల ఖర్చులు, టైర్లు, వినియోగంపై వర్క్స్ మేనేజర్ జె.సుగుణాకర్ వివరించారు. దీంతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ అధ్యాపకులు అంజిబాబు ఆద్వర్యంలో ఒత్తిడి, ప్రాణామాయం, యోగం, ఆహారపు అలవాట్లు, మంచి నిద్ర తదితర వాటిని వివరించారు. కార్యక్రమంఒలో వర్క్‌షాప్ ఉద్యోగులు ఆంజనేయులు, తిరుపతి, ప్రభాకర్, అకౌంట్స్ ఆఫీస్ నుంచి ప్రశాంత్, మన్మోహన్, ఆగయ్య, స్టోర్స్ నుంచి లక్ష్మినారాయణ, హన్మంత్, శ్రీనివాస్, రమేష్ తదితరులున్నారు.

## ఇంటింటా వైద్య పరీక్షలు నిర్వహించాలి

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలో ప్రజలు విష జ్వరాలు, డెంగ్యూ జ్వరాలతో విలవిల లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులో వేలాది బిల్లులు చెల్లిస్తూ నరక యాతన అనుభ విస్తు న్నారని, ప్రభుత్వం ఇంటింటా వైద్య పరీక్షలు నిర్వహించా లని కాంగ్రెస్ పార్టీ పట్టణా ధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో జ్వరాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరించడం ద్వారా చాలా మంది ప్రాణాలు కోల్పోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలను ఆదుకోవాలని సూచించారు.

## ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్

*చొప్పదండి ప్రబాతవార్త:*



పట్టణానికి చెందిన సిఎస్ఐ చర్చ్ ఫాస్టర్ ప్రసాద్ కుమారుడు ఆరోగ్య బాగా లేక హైద్రాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి మానవత దృక్పథంతో వెంటనే స్పందించి మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

# బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

- ఆపరేషన్ పోలో తో రజాకర్ల కల చెదిరిపోయింది
- దక్షిణ పాకిస్తాన్ కోసం కలలు కన్నా కాసీం రాజ్వి
- సర్దార్ వల్లబాయ్ పటేల్ సైనిక చర్యతో తోక ముడిచిన నైజాం
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త:

తెలంగాణ విమోచన దినోత్సవాలలో భాగంగా చొప్పదండి మండలం లోని రుక్మాపూర్ నుండి చొప్పదండి పట్టణంలోని వివేకానంద విగ్రహం వరకు బిజెపి చొప్పదండి నియోజక వర్గ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి బిజెపి శ్రేణులందరూ పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుని స్మరించుకున్నారు. దక్షిణ పాకిస్తాన్ కోసం కలలు కన్నా ఆనాటి నిజాం కాసి రాజ్వికి తగిన గుణపాఠం చెప్పడానికి సర్దార్ వల్లబాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 13న చేపట్టిన ఆపరేషన్ పోలోతో ( పోలీసు సైనిక చర్యతో) ఆయన అప్పటి రజాకర్ల మెడలు వంచారని తెలిపారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పెరుక శ్రావణ్, చొప్పదండి మండల అధ్యక్షులు మావురం సుదర్శన్‌రెడ్డి, చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ గౌడ్, ఎంపిటిసిలు తోట కోటేష్, కూకట్ల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణరెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు మొగిలి మహేష్, మాచర్ల శశికుమార్, తాడూరి శివరా మకృష్ణ, దళిత మోర్చా మండల అధ్యక్షులు లింగంపల్లి కళ్యాణ్, గన్ను నర్సింహారెడ్డి, ఎడ్ల సురేష్, సింగిరెడ్డి భూమిరెడ్డి, జంగోని తిరుపతి గౌడ్, తాటికొండ కుమార్, బైరగోని కిట్టు గౌడ్, వేణుగోపాలరావు, రామడుగు ప్రశాంత్, దాడి సురేష్, పాలకుర్తిశ్రీకాంత్, కంకణాల సంతోష్‌కుమార్, నార్ల ఆదిత్య, మల్లేశం, వీకట్ల శ్రీనివాస్, శివ, సమరసింహారెడ్డి, ఏముండ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హింది బాషా దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని హింది బాషా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా హింది బాషా దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏ. శరత్ బాబు అధ్యక్షతన, హింది లెక్చరర్ ఎల్ కనుకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. హింది సబ్జెక్టులో అధిక మార్కులు పొందిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు నగదు ప్రోత్సహకం అందజేశారు. ఇటీవల తెలంగాణ ఎమ్‌సెట్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రతిభ కనబర్చి ర్యాంకులు పొందిన విద్యార్థులకు జ్ఞాపికలతో సత్కరించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లో 99 మార్కులు సాధించిన డి. అఖిల, సమీరలకు కళాశాల హింది అధ్యాపకులు నగదు రూపంలో ప్రోత్సహాలు అందించారు. ఎమ్‌సెట్‌లో ర్యాంకులు పొందిన విద్యార్థులు అస్లాం కృపకర్‌లను అభినందించారు. ఎమ్‌సెట్‌లో ఏర్యాంకు పొందిన కూడా ప్రభుత్వం ఎలాంటి ఫీజు లేకుండా ఇంజనీరింగ్ విద్యనందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు ఏ. లక్ష్మణ్‌కుమార్, ఐలయ్య, ఏ. శ్రీనివాస్, అధ్యపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు కటాఫ్ మార్కుల వల్ల అన్యాయం జరుగుతుందని, కటాఫ్ మార్కులు కలిపే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి మార్కులు కలిపే విధంగా కృషి చేసినందుకు బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పిఎస్ నాయకులు ఆయన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంద కృష్ణమాదిగ నిరంతరం ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి పాటుపడుతున్నారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్థులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. కటాఫ్ మార్కులను కలుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు రుద్రారపు రాంచంద్రం, జిల్లా కో-ఆర్డినేటర్ మారెపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రతినిధి పోచంపల్లి సహదేవ్, మండల అధ్యక్షులు దేవునూరి రవీందర్, నాయకులు వేల్పుల రత్నం, సంజీవ్, మొగిలయ్య, శ్రీధర్, ఎల్లయ్య, మహేందర్, సందెల వెంకన్న, మల్లయ్య, పొడిశెట్టి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని కనుకులగిద్ద గ్రామంలో బుధవారం బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యులు గ్రామంలోని వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి రోగనిర్ధారణ చేశారు. ఈ శిబిరంలో వైద్యులు సంధ్యారాణి, నికిత్, సౌజన్యలు గ్రామస్థులను పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ ఇంచార్జీ రవీందర్‌రెడ్డి, సిబ్బంది రాజేశ్వరి, ప్రసన్న, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గోపు కొమురారెడ్డి, శ్రీనివాస్, ఖాజాబీ, లీలా, రజిత, ఆశ వర్కర్లు, ఎఎన్ఎంలు శ్రీదేవి, జయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

గంగాధర,ప్రభాతవార్త..



గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీసనల్ వ్యాధులపై హోమియో వైద్యులచే బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాలు అధికంగా కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యనిపుణులు సయుక్తరాణి అన్నారు. విద్యార్థులు తీసుకునే రోజు వారి ఆహారంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యపరంగా సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. వైరల్ ఫీవర్‌లు అధికంగా ఉన్నాయని అన్నారు. ఇంటిపరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. జర్వం వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయుష్ కరదీపికలను పిల్లలకు అందించారు.జ్వర నివారణ హోమియో మాత్రలను పిల్లలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్,పాఠశాల ప్రధానో పాధ్యాయులు తిరుపతిరావు,మెడికల్ అదికారి సురేష్‌కుమార్, ఎంఎస్ఓ ఎండి రజాక్,ఎఫ్ఎస్ఓ అరుణ,పాఠశాల సిబ్బంది, ఎఎన్ఎం, ఆశావర్కర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సంబురంగా హిందీ దివాస్

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు రంగంపేట, వన్‌పల్లి, శాంతినగర్, అడవిపదిర, కంచర్ల, మద్దిమల్ల, గర్జనపల్లి తదితర గ్రామాల్లో బుధవారం హిందీ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో పిల్లలకు క్విజ్, ఉపన్యాస పోటీలను పెట్టారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ ప్రధానాచార్యుడు విశ్వనాథం, ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు దేవేందర్, కృష్ణవేని, పద్మ, కవిత, శ్రీనివాస్, రమేష్, సీఆర్‌పీ మహేందర్, జనార్ధన్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## దసరా కోలాట సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గురువారం నాయకులు టిఆర్ఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో ఎల్ఎమ్‌కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారంతో నిర్వహించే దసరా కోలాట సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ స్థాయి కోలాటాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ధర్మపురి నియోజకవర్గానికి చెందిన మహిళలకు మాత్రమేనన్నారు. ఒక్కొక్క కోలాటం బ్యాచ్‌లో 20 మంది మాత్రమే ఆడవచ్చన్నారు. తేది 12 నుండి 20 వ తేది లోపు నమోదు చేసుకోవాలన్నారు. 22వ తేది నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ధర్మపురిలో ప్రారంభమవుతుయన్నారు. పూర్తి వివరాలకు సెల్ 8008345796, 8374963813 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక వ్యక్తి గత కన్సోలేషన్ బహుమతులు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధానకార్యదర్శి బండి వెంకన్న, టిఆర్ఎస్ మహిళవిభాగం మండల అధ్యక్షులు సుంకరి మమత, సర్పంచ్‌లు ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, మేరుగు శ్రీనివాస్, నెరువట్ల బాబుస్వామి, గాజుల రాకేష్, జిట్టబోయిన కొండయ్య, నాయకులు ఇరుగురాల ఆనందం, మాదారపు కర్ణాకర్ రావు, ఇనుగండ్ల మోహన్ రెడ్డి, సాయిని రవి, నగావత్ తిరుపతి నాయక్, వెల్మ సత్యనారాయణ రెడ్డి, అన్నెమల్ల కాంతయ్య, గొర్రె ప్రశాంత్, సంజీవరెడ్డి, రాజు అంజనేయులు, రహీం, ఆనందం, రమేష్, నాగుల రాజశేఖర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు సొల్లేటి సంతోష్, జేరిపోతుల శ్రీనివాస్, మడిగెల తిరుపతి, లక్ష్మీనారయణ, మహేంధర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమగ్రత దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



జాతీయ సమగ్రత దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జడ్పీటీసీ గుగులోతు కళావతి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉదయం 11 గంటలకు గాంధీ చౌక్ నుంచి కాలేజీ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ చేపడుతున్నట్లు చెప్పారు. ఈ వేడుకలకు మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు వివరించారు. వీర్నపల్లి మండలంలోని తెరాస కార్యకర్తలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## నేడు డయల్ యువర్ డిఎం

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ డిపో కార్యాలయంలో గురువారం నాడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భీంరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని వేములవాడ డిపో పరిధిలోని ప్రయాణీకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు తెలపాలనుకుంటే 7382851729 నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## ఎక్స్‌పైరీ బీర్ల అమ్మకాలపై బాధితుల ఫిర్యాదు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలోని పావన్నచౌక్‌లో ఓ బ్రాండీషాప్‌లో ఎక్స్పై రీ(కాలం చెల్లిన) బీర్ల అమ్మకాలపై ఎక్సైజ్ అధికారులకు బాధితులు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన చిలుకల శ్రీనివాస్ అనే వ్యక్తి రెండు బీర్లను బుధవారం కొనుగోలు చేశారు. రెండు బుక్కలు తాగడంతోనే వాంతులైనట్లు తెలిపారు. ఈ విషయమై బ్రాందీషాపు నిర్వాహకులను ప్రశ్నించడంతో సరైన సమాధానం చెప్పకుండా తమపైనే విరుచుకుపడ్డారని, దీంతో స్థానిక ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌ను వివరణ కోరగా, శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బ్రాండీషాప్ వద్దకు తమ సిబ్బందిని పంపించి విచారణ జరిపిస్తున్నట్లు తెలిపారు.

## ఆసరా పెన్షన్లు అందేనా పెన్షన్ల కోసం వృద్ధుల ఎదురుచూపులు

ఎలిగేడు,ప్రభాతవార్త :

వృద్ధులకు,వికలాంగులకు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు రాక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెన్షన్లు రాక షుగర్,బీపీ నొప్పులు కూలీలు ఇంటి ఖర్చులకు డబ్బులు లేక వృద్ధులు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు.జూలై నెలలో ఇవ్వవలసిన పెన్షన్లు ఆగస్టు నెలలో ఇచ్చారని ఆగస్టు నెల పూర్తయిన ఇంతవరకు పెన్షన్లు ఇవ్వలేదని పెన్షన్ దారులు వాపోతున్నారు. ఇంటికి పెద్ద కొడుకుగా పెన్షన్ లిస్టు మాకు ఏ బాధలు లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పై నమ్మకం లేకుండా పోతుందని పెన్షన్ దారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మండలంలో 2649 మంది పెన్షన్ లబ్ధిదారులు ఎప్పుడు పెన్షన్లు వేస్తారో అని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. వృద్ధులకు పెన్షన్లు నెల నెల ఇవ్వడంలో దిఫలం చెందిందని ప్రతి పక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. వృద్ధుల బాధలను అర్థం చేసుకొని ప్రభుత్వం వెంటనే పెన్షన్లను అందించాలని మండలంలోని లబ్ధిదారులు కోరుచున్నారు.

## నిత్య యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- యోగా గురూజీ భిక్షమయ్య**

ధర్మపురి, ప్రభాతవార్త :



ప్రతిరోజు యోగా సాధన చేయాలని, నిత్య యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సత్యసాయి ధ్యాన మండలి సంస్థ నిర్వాహకులు, యోగా గురూజీ భిక్షమయ్య అన్నారు. అంతర్ముక యోగా శిక్షణ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి క్షేత్రంలో బ్రాహ్మణ సంఘం భవనంలో రెండు రోజుల పాటు నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. చివరిరోజున గురూజీ భిక్షమయ్య ఆరోగ్యానికి సంబంధించిన పలు సూచనలు, యోగా సాధకులకు వివరించారు. యోగా సాధన కేవలం శారీరకపరమైనదే కాదని, యోగా సాధన మానసిక కోణంతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. మానసికంగా సమతులత ఉన్నప్పుడే శారీరకంగా సైతం ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. అనారోగ్య కారణాలకు సంబంధించి ఎవరికీ పుట్టుకతో రావని, మనుష్యులు వారి స్వతహాగా తెచ్చుకున్నవేనని పేర్కొన్నారు. రుగ్మతుల కారణాలు, వాటి నివారణకు సంబంధించి వివరించారు. చివరగా యోగా గురూజీ భిక్షమయ్యను ధర్మపురికి చెందిన నిత్య యోగా సాధన టీం సభ్యులు, ధర్మపురి లయన్స్ క్లబ్ బాధ్యులు వేర్వేరుగా ఘనంగా సన్మానించారు. అనంతరం యోగా సాధకులకు గురూజీ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇందారపు రామన్న, యోగా టీం సభ్యులు పాల్గొన్నారు.

## తెరాస పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్**

వెల్గటూర్,ప్రభాతవార్త :



తెరాస పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని తెరాస పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సింహాచలం జగన్ అన్నారు.వెల్గటూర్ మండల కిషన్‌రావుపేట గ్రామంలో లక్ష్మినరసింహా స్వామి ఆలయ ప్రాంగణంలో పార్టీ విధివిధానాలపై కార్యకర్తలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మన నాయకుడు,రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎలాంటి అంతర్గత విబేదాలు లేకుండా పార్టీ పటిష్టతకు పని చేయాలని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి,జడ్పిటిసి బి.సుదారాణి,పార్టీ ప్రదాన కార్యదర్శి జూపాక కుమార్,వివిధ అనుబంద సంఘాల అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అర్హులపై ప్రతి ఒక్కరికి అసరా ఫించన్లు

**- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

సైదాపూర్, ప్రభాతవార్త :



అర్హులపై ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసరా పథకం ద్వారా ఫించన్లు అందజేస్తున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అసరా ఫించన్ లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా సుమారు 50 లక్షల మందికి పైగా ఫించన్లు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏదో ఒక సంక్షేమ పథకం ఫలాలు అందుతున్నాయని అన్నారు. 70 ఏండ్ల పరిపాలన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిందేమి లేదని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పుష్కలంగా నిధులు కేటాయిస్తుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన చెప్పారు. కెసిఆర్ పరిపాలన నేరుగా లబ్దిదారులకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కళ్యాణలక్ష్మీ, రైతు బంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత విద్యుత్ తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండేవని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితి ఉండేదని అన్నారు. రైతులు ఎరువులు, విత్తనాల కోసం లైన్ నిలబడి కొనుగోలు పరిస్థితులు ఉండేవని తెలిపారు. కనీసం తాగడానికి కూడా నీళ్ళు లేని పరిస్థితులు ఉండేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి సాగునీటి కష్టాలు లేకుండా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని ఆయన తెలిపారు. వెయ్యి గురుకుల పాఠశాలలు స్థాపించి నిరుపేద విద్యార్థులకు సంవత్సరానికి ఒక విద్యార్థిపై లక్ష ఇరువై వేల రూపాయలను ఖర్చు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చందా శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బిల్ల వెంకట్‌రెడ్డిగ్రామ సర్పంచ్ కొండా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువును దూరం చేయుటమే రామరాజ్యమా?

**మోడీ హయాంలో భిన్నత్వంలో ఏకత్వానికి తూట్లు**

**ప్రజల ఐక్యత, దేశ సమైఖ్యత కోసం నడుం బిగించండి**

**సిపిఐ(ఎం) రాజ్యసభ సభ్యుడు శివదాసన్ పిలుపు**

**కరీంనగర్‌లో ఎస్ఎఫ్ఐ నాలుగో మహాసభ ప్రారంభం**

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:




విద్య, కృత్రిమ మేధ, సాంకేతిక రంగాల్లో భారత్‌ను విశ్వగురు చేస్తామంటూ ఊదరగొడుతున్న మోడీ సర్కారు.. విద్యా రంగానికి ప్రతీయేటా నిధులు తగ్గిస్తూ పోతున్నదని సిపిఐ (ఎం) రాజ్యసభ సభ్యుడు, ఎస్ఎఫ్ఐ అఖిల భారత పూర్వ అధ్యక్షుడు వి.శివదాసన్ విమర్శించారు. భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర నాలుగో మహాసభలను పురస్కరించుకుని బుధవారం కరీంనగర్‌లో బహిరంగ సభను నిర్వహించారు. స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం (మల్లు స్వరాజ్యం ప్రాంగణం)లో నిర్వహించిన ఈ సభకు శివదాసన్ ముఖ్య వక్తగా హాజరయ్యారు.. విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలంటూ కొఠారి కమిషన్ చెబితే ఆ పనిచేయని కేంద్రం జీఎస్టీ పేరిట పేదలు, సామాన్యులపై మాత్రం భారాల మీద భారాలు వేస్తూ పోతున్నదని ఎద్దేవా చేశారు. మాట్లాడితే రామరాజ్యం తీసుకొస్తామంటూ బిజెపి నేతలు చెబుతున్నారని, అణగారిని వర్గాల బిడ్డలను విద్యకు దూరం చేయడమే రామ రాజ్యమా? అని నిలదీశారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రధాన వక్తగా మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలంటూ ప్రకటించిన బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. జాతీయ గీతాన్ని రచించిన మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ దేశంలోని అన్ని ప్రాంతాలు, బాషలకు సమాన ప్రాధాన్యతనిచ్చారని గుర్తు చేశారు. అందుకు భిన్నంగా ఆరెస్సెస్, బిజెపి, హిందీ, హిందూ, హిదూత్వ మంటూ జనాన్ని గందరగోళ పరుస్తున్నాయని తెలిపారు. ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూక్ బిశ్వాస్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు, గర్ల్స్ కన్వీనర్ ఎమ్.పూజ, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులున్నారు. అంతకుముందు స్థానిక తెలంగాణ చౌక్ నుంచి ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానం వరకు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ మహాసభలు శుక్రవారం వరకు కొన సాగనున్నాయి.

# నయా ఆసరా ఫించన్ పత్రాలు అందినయ్

**1499 మంది ముఖాల్లో సంతోషాలు వెల్లు విరిసినయ్**

**పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



గత మూడు సంవత్సరాల నుండి ఎదిరిచూస్తున్న అర్హులైన ఆర్థిక ఆసరా లేని వారి జీవితాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు వెలుగులు నింపింది. అర్హులైన ఆసరా ఫించన్ దారుల కోసం నయా ఫించన్‌లు 1499 మందికి మంజూరు చేసి, ఆర్థిక భరోసాతో బాటు వారి జీవితాల్లో ఆనందాలు నింపిందని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం రోజున మండల పరిషత్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కొత్త ఆసరా ఫించన్ దారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చిగురుమామిడి మండలంలో 5869 ఫించన్‌లు ఉండగా, మరో 1499 కొత్త ఫించన్‌లు ఆగష్టు నెలలో ప్రభుత్వం మంజూరు చేసిన వాటితో మొత్తం కలిపి 7368 ఉన్నాయని, గత మూడు సంవత్సరాల నుండి ఎదిరిచూసిన లబ్దిదారుల కోరిక నెరవేరిందని, సీఎం కేసీఆర్ ఏ సంక్షేమ పథకమైనా ప్రజల్లోకి తెచ్చే ముందు, దానికి సంబంధించిన ఆర్థిక వనరుల సమకూరే విధానాలను, తర్వాతనే అట్టి సంక్షేమ పథకానికి పూర్తి స్థాయిలో శ్రీకారం చుట్టి ఆచరణలో పెడతారని, ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం అవిర్భావం నుండి అమలవుతున్న పథకాలు చూస్తే రైతు బంధు, రైతు భీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు రుణ మాఫీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, దళితులకు ఉచిత మూడెకరాల భూమి, దళిత బంధు, ప్రాజెక్టుల నిర్మాణాలు, భూసమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి, చెక్ డ్యాంల నిర్మాణాలు, ఆసరా ఫించన్‌ల పెంపు, డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు, హరితహారం ద్వారా పల్లె ప్రకృతి వనాల నిర్మాణాలు, ప్రతి గ్రామానికి స్మశాన వాటికలు, డంపింగ్ యార్డుల నిర్మాణాలు మొదలైన అభివృద్ధి పనులతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం మురిసి పోతుందని ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ అన్నారు. అనంతరం మండలం లోని పదిహేడు గ్రామాలకు చెందిన 1499 మంది లబ్దిదారులకు ఫించన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, పార్టీ నాయకులు, గ్రామశాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- 16న నిర్వహించు ర్యాలీ,భోజన ఏర్పాట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు
- 17న జిల్లా కేంద్రంలో ముఖ్య అతిథిచే జాతీయ పతకావిష్కరణ
- 18న సాంస్కృతిక కార్యక్రమాలు,స్వాతంత్ర సమరయోధుల సన్మానం
- తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో
- వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ర్రాష ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ అన్నారు.బుధవారం హైదర్‌బాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి మూడు రోజుల పాటు నిర్వహించు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లు,పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జి.రవి,ఎస్‌పి సింధూశర్మ,అదనపు కలెక్టర్‌లు బిఎస్ లత,అరుణశ్రీలతో కలిసి పాల్గొన్నారు.సిఎస్ సోమేష్ కుమార్ మాట్లాడుతూ,తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జిల్లాలో సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు కట్టుదిట్టంగా నిర్వహించాలని,16న ప్రతి నియోజకవర్గంలో నిర్వహించే ర్యాలీ రూట్ మ్యాప్ తయారు చేయాలని సూచించారు.నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యే,ప్రజాప్రతినిధుల సహాకారంతో 15 వేల మందితో భారి ర్యాలీ,సమావేశం నిర్వహించాలని, ప్రజలందరి నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్న నేపథ్యంలో భోజనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అదిక సంఖ్యలో కౌంటర్లు మండలాల వారీగా ఏర్పాట్లు చేయాలని



సూచించారు.17న జిల్లా కేంద్రంలో ముఖ్య అతిథిచే జాతీయ పథాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, హైదరాబాద్‌లో జరిగే ఆదివాసీ భవన్ బంజారా భవన్ ప్రారంభానికి జిల్లాకు కేటాయించిన లక్ష్యాల మేరకు ఎస్టీలను తరలించాలని,బస్సు భోజన సౌకర్యాలు కల్పించేందుకు అదనపు నిధులు విడుదల చేసామని తెలిపారు. సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, కళాకారులను, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం చేయాలని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన భవనాలు ట్రైనింగ్ కలర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు ప్రభుత్వ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ జి.రవి,ఎస్సీ సింధూశర్మలతో కలిసి వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. 16న జిల్లాలోని ధర్మపురి, జగిత్యాల, కోరుట్ల, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 15 వేలమందితో భారీ ర్యాలీ నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.17న జిల్లాలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు,అలాగే సెప్టెంబర్ 18న జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేదుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల జిల్లా అధికారులు, ఆర్డీవోలు వినోద్‌కుమార్, మాధురి, డిపిఓ నరేష్,డిఈఓ జగన్మోహన్‌రెడ్డి, సిఈఓ రామానుజాచారి, డిఐఇఓ నారాయణ,ఆర్ అండ్ బి శ్రీనివాస్, డివైఎస్ఓ నరేష్, డిఎస్‌సిఓ రాజకుమార్, ఏఓ సురేష్,ఈడి లక్ష్మినారాయణ, కలెక్టరేట్ ఏవో, సూపరిడెంట్లు, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజన సమ్మేళనం... రండి... తరలిరండి

- పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో నిర్వహించే ఆదివాసీ గిరిజన సమ్మేళనం కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో సిఎం కెసిఆర్ చేతుల మీదుగా కొమురం బీం ఆదివాసీ భవనం, సేవాలాల్ బంజారా భవనాన్ని ప్రారంభిస్తారని, సదరు కార్యక్రమానికి జిల్లా నుంచి 11 బస్సులలో 500 మంది ఎస్టీ ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు, సభ్యులను తరలిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎస్టీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కలెక్టర్



పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కె.నర్సింహ మూర్తి, జిల్లా పౌర సంబంధాల అధికారి అయూబ్ ఖాన్, సంబంధిత అధికారులున్నారు.

# మహిళల జోలికి వెళ్తే సహించేది లేదు

## - రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ విభాగం అడిషనల్ డిజిపి స్వాతి లక్రా

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** మహిళలు, విధ్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే సహించేది లేదని రాష్ట్ర ఉమెన్స్ సేఫ్టీ విభాగం అడిషనల్ డిజిపి స్వాతి లక్రా తెలిపారు. షీటీంలు ఎట్టి పరిస్థితులలో కూడా వదిలిపెట్టవని, కచ్చితమైన ఆధారాలతో పట్టుకుని చర్యలు తీసుకుంటాయన్నారు. ఆడవాళ్ల పట్ల చెడు ప్రవర్తనని మార్చుకోవాలని ఆమె అన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ ఆదేశాల ప్రకాశం బుధవారం షీటీం బృందాలకు పట్టుబడిన పోకిరీలకు ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌ను కమిషనరేట్ కేంద్రంలో నిర్వహించారు. దీనిలో పట్టుబడిన వారిలో మార్పు కోసం మనోజాగృతి స్వచ్ఛంద సంస్థ



సహకారంతో కౌన్సిలింగ్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గౌరవ అడిషనల్ డిజి గారు మాట్లాడుతూ ఆడవాళ్ల పట్ల చెడు ప్రవర్తనను సహించబోమని, తీవ్రతను బట్టి క్రిమినల్ కేసులు పెట్టబడతాయని, షీటీం నిరంతర నిఘా ఎల్లప్పుడు ఉంటుందని, ఈ కౌన్సిలింగ్‌ను మంచి మార్పు కోసం ఉపయోగించుకోవాలన్నారు. తప్పులను పునరావృతం చేస్తే శిక్షలు తప్పవని తెలిపారు. అలాగే స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తున్నందుకు, కౌన్సిలింగ్‌లను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు కరీంనగర్ షీటీంను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో షీటీం కరీంనగర్ ఇంచార్జి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఏఎస్ఐ విజయమణి, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు సంపత్, భూమేష్, షీటీం సభ్యులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు ప్రభుత్వం అండా

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 24వ వార్డ్‌కి చెందిన ధ్యావర శెట్టి జనార్ధన్‌కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1.25 లక్షల వేల రూపాయల విలువగల చెక్కును,44వ వార్డ్‌కు చెందిన అర్వపల్లి రాజేశంకు మంజూరైన 1.30 లక్షల రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కును స్వయంగా ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరికి అందిస్తున్నామని పేర్కొన్నారు. వెంట వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్‌లు బోడ్ల జగదీష్, అల్లే గంగసాగర్, జుంబర్తి రాజ్‌కుమార్,నాయకులు భోగ ప్రవీణ్, మంచాల కృష్ణ, టివి సూర్యం, వోద్ది రామ్మోహన్ రావు,అర్వపల్లి శ్రీనివాస్, రాజేంధర్, దాసరి ప్రవీణ్, దాసు, గంప వేణు, శ్రీనివాస్, రాజు, పాల్గొన్నారు.

# కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పెద్దపల్లి డీసీపీ సిహెచ్ రూపేష్ ఐపిఎస్



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్ ను డిసిపి రూపేష్ సుల్తానాబాద్ సీఐ ఇంద్రాసేన రెడ్డిలతో కలిసి బుధవారం పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనితీరు. నమోదయ్యే కేసుల వివరాలకు సంబంధించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల పనితీరు. నేరాల



నియంత్రణ, రోడ్డు ప్రమాదాల గురించి తీసుకుంటున్న నివారణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని,వర్టికల్స్ విధానం, 5 ఎస్ విధానాలపై మరింత అవగాహన పెంపొందించుకునేందుకు అధికారులకు, సిబ్బందికి శిక్షణ అందజేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రజలు అందించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత పోలీసులపై ఉందన్నారు. నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. డీసీపీ వెంట సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కాల్వశ్రీరాంపూర్ ఎస్సై రాజవర్ధన్ ఉన్నారు.

# టిపిటిడిసి చైర్మన్ కలిసిన జడ్పి చైర్‌పర్సన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తెలంగాణ పవర్‌లూం,టెక్‌టైల్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడురి ప్రవిణ్ బుధవారం జడ్పి చైర్‌పర్సన్ న్యాలకోండ అరుణ కలిసి పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట కోనరావుపేట ఎంపిపి చంద్రయ్య, నాయకులు న్యాలకోండ రాఘవరెడ్డి,పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణా సమైఖ్యత వజ్రోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

- చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

**గంగాధర,ప్రభాతవార్త:** తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను నియోజకవర్గంలో వైభవంగా నిర్వహించాలని చొప్పదండి శాసనభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో బుధవారం రివ్యూ సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణాప్రభుత్వం వజ్రోత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నదని అన్నారు. మూడురోజుల ఈకార్యక్రమంలో బాగంగా ఈనెల 16న గంగాధర జెడ్‌పిహెచ్‌ఎస్ నుండి ఎక్సు రోడ్ అంబేద్కర్ చైరస్తా వరకు వివిధ కళాకారులతో అధికారులు,ప్రజాప్రతినిధులు,మహిళలు,విద్యార్థుల బాగస్వామ్యంతో దాదాపు 20 వేల మందితో పెద్దఎత్తున 2కిలోమీటర్లు ర్యాలి నిర్వహించాలని అన్నారు.ఈ ర్యాలిలో తెలంగాణా సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మలు ఒగ్గుడోలు కోలాటాలు,తెలంగాణా అమరవీరుల వేషాదారణలు ఏర్పాట్లు చూడాలిని అధికరారులకు సూచించారు. సభ కార్యక్రమ ం ఉంటుందని



అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డివో పిడి శ్రీలత, కరీంనగర్ రూరల్ ఎసిపి, చొప్పదండి సిఐ రవీందర్,6 మండలాల తహాసీల్దార్‌లు, ఎంపిడివోల, ఎస్సైలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ విముక్తి కోసం పోరాడి అమరులైంది కమ్యూనిస్టులే

- గోదావరిఖనిలో ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ విముక్తి కోసం పోరాడి అమరులైంది కమ్యూనిస్టులేనని సిపిఐ సీనియర్ నేతలు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బుధవారం గోదావరిఖని చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించగా, అమరవీరుల స్థూపానికి సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్‌లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు కవ్వంపల్లి స్వామి మాట్లాడారు. నైజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంత విముక్తి కోసం త్యాగశీల పోరాటాలు నిర్వహించి ప్రాణాలర్పించిన వీరులు కమ్యూనిస్టులు మాత్రమేనని, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడ చూస్తుంటే కమ్యూనిస్ట్‌లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత అక్కసుతో ఉన్నాయో అర్థం అవుతుందనిఆయన అన్నారు. కమ్యూనిస్ట్‌ల పోరాట ఫలితంగా నైజాం సంస్థ భారత దేశంలో విలీనమైందని, కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఇంతటి మహోజ్వల పోరాటాన్ని నిర్వహించి తెలంగాణకు నైజాం కబంధ హస్తాల నుంచి విముక్తి కల్పిస్తే, కమ్యూనిస్ట్‌లు చేసిన పోరాటాన్ని గుర్తించకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర పూరిత అలసత్వానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించే హక్కు బిజెపికి లేదని అన్నారు. సభకు సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అధ్యక్షత వహించగా, సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ వందన సమర్పణ చేశారు. సభలో ఎఐటియుసి, సిపిఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు, అమరవీరులను స్మరిస్తూ గేయాలు ఆలపించారు.

# ఆగని సింగరేణి కార్మికుల సమ్మె

- జీయం కార్యలయం ముందు ధర్నా

**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల చట్టబద్ధమైన హక్కుల సాధనలో భాగంగా జేఏసీ ఆధ్వర్యంలో చేపటిన నిరవధిక సమ్మె ఆరోరోజు కొనసాగింది. బుధవారం రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యలయంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరలల్ సెక్రటరీ వైవి రావుతో పాటు కాంట్రాక్టు కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో సమవేశమైన కార్మికులు సమ్మెలో భాగంగా నిత్యం చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. అనతరం ఆర్జీ3 జీయం కార్యలయం వద్దకు వెళ్ళి ధర్నా నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కార్మికుల హక్కుల సాధనలో భాగంగా జేఏసీ ఆధ్వర్యంలో చేపటిన నిరవధిక సమ్మెను యాజమాన్యం విచ్చిన్నం చేయడంకు పూనుకోవడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే మరో చోట పలు కార్యలయాల్లో పని చేస్తున్న ప్రైవేట్ కార్మికులను తీసుకచ్చి పనులను చేయిచడం చేస్తుందని ఆరోపించారు. వేంటనే అలాటి కుట్రలకు పాల్పడటం మనుకోవాలని హెచ్చారించారు. అదే విధంగా అధికారులు కూడా కాంట్రాక్టు కార్మికులకు కల్పించాల్సి చట్టబద్ధమైనా హక్కు సాధనకు తమ వంతుగా సహకారం



అందించాలని నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు యాజమాన్యంతో చర్చించాలని వినతిపత్రంను ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల జేఏసీ నాయకులు ఆకుల వెంకన్న, బుర్ర తిరుపతి, కొమురయ్య, మాజీ ఎంపిటీసీ మూల్మూరి శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు మనోజ్, బానయ్య, సతీషన, రజిత, తదితరులున్నారు.

# గొర్రెల పంపిణీలో అవినీతిపై విచారణ జరిపించాలి

- రూ. వంద కోట్ల రుణాలు రద్దు చేయాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి యాదవ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత గొర్రెల పంపిణీలో జరిగిన అవినీతిపై ప్రభుత్వం వెంటనే విచారణ కమిటీ వేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు వేల్పుల నాగరాజు యాదవ్‌తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గొర్రెల కొనుగోలు కోసం ఇచ్చే 75 శాతం సబ్సిడి డబ్బులను నేరుగా లబ్దిదారుని ఖాతాలో జమ చేయాలని సూచించారు. రూ.వందకోట్ల మేర పేరుకుపోయిన రుణాలను మాఫీ చేయాలని కోరారు. అనారోగ్యంతో మరణించిన గొర్రెలకు ఇన్సూరెన్స్ వర్తింపజేసి లబ్దిదారులను ఆదుకోవాలని, మరణించి గొర్రెల కాపరుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి గొర్రెల దిగుమతి చేసుకునే క్రమంలో మార్గమద్యలోనే అనేక గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని స్థానిక మార్కెట్‌లోనే కొనుగోలు చేసుకునే సదుపాయాలను కల్పించాలని కోరారు. ఇదే విషయమై అధికార, ప్రతిపక్ష నేతలకు లేఖలను రాసినట్లు ఆయన వివరించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే గొర్రెల కాపరుల డిమాండ్లపై చర్చలు చేసి, పరిష్కారాన్ని చూపించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు వెనకాడబోమని హెచ్చరించారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య, నాయకులు మేకల నర్సన్న, బత్తిని లక్ష్మణ్, దాడి చంద్రమొగిలి, బండ నిఖిల్, మైలగాని సదయ్య, మాదరవేణి లింగయ్య తదితరులున్నారు.

# ప్రత్తి, వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలంలోని గట్టు దుద్దెనపల్లి గ్రామంలో జిల్లా ఏరువాక కేంద్రం వ్యవసాయ పరిశోదన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు, మానకొండూరు వ్యవసాయ శాఖ వారు మండలంలోని రైతుల వరి,ప్రత్తి క్షేత్రాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరిలో పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరాంత్రనీలిప్రోల్ 60మిల్లీ ఒక లీటర్ నీటిలో కలుపుకుని పిచికారి చేసుకోవాలి, గత రెండు రోజులుగా కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తి పంటలో పార విల్ట్(వడలు తెగులు) గుర్తించినట్లు తెలిపారు. నివారణకు లీటర్ నీటికి 10గ్రాముల యూరియా లేదా 10గ్రాముల 19:19:19 లేదా 13:0:45లాంటి స్థూల పోషకాలను, 5గ్రాముల సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని వారం-పది రోజుల వ్యవధిలో కనీసం రెండుసార్లు పిచికారీ చేసుకోవాలన్నారు. కాపర్ ఆక్సీ క్లోరైడ్, 3గ్రాములు ఒక లీటర్ నీటికి కలుపుకుని మొక్కల మొదళ్ళు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో గులాబీ రంగు పురుగు ఉదృతిని గమనించ డానికి ఎకరానికి 4లింగాకర్షక బుట్టలను ప్రతి ఒక్క రైతు సామూహికంగా అమరుచుకోవాలని తెలిపారు. గుడ్డి పువ్వులను ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి. ఈ క్షేత్ర సందర్శనలో జిల్లా ఏరువాక కేంద్రం, కో ఆర్డీనేటర్ డా.కె మదన్‌మోహన్‌రెడ్డి, శాస్త్రవేత్తలు డా.రాజేంద్రప్రసాద్, డా.జి ఉషారాణి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ, రైతులు పాల్గొన్నారు.

# గురుకులంలో హిందీ దివస్



**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో బుధవారం జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ పిడిశెట్టి తిరుపతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేవనాగరి లిపిలో ఉన్న హిందీ భాషను 1949,సెప్టెంబర్ 14భారతదేశ అధికారిక భాషగా స్వీకరించినట్లు తెలిపారు. మొదటి హిందీ దివస్ 1953,సెప్టెంబర్‌న నిర్వహించినట్లు పేర్కొన్నారు. అప్పటి నుంచి ఏటా సెప్టెంబర్ 14న హిందీని దేశ అధికార భాషగా స్వీకరించినందుకు గుర్తుగా హిందీ దివస్ లేదా జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటున్నట్లు వివరించారు. దేశంలోని అత్యధిక ప్రజలు మాట్లాడే భాష హిందీ దినోత్సవం జరుపుకుంటున్నట్లు వివరించారు. దేశంలోని అత్యధిక ప్రజలు మాట్లాడే భాష హిందీ అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు హిందీ భాషపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కో-ఆర్డీనేటర్లు వేణుగోపాల్‌రెడ్డి, బి.శైలజ, హిందీ ఉపాధ్యాయురాలు మాలన్ బి, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**వేములవాడ, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా వేములవాడలో బిజెవైఎం ఆధ్వర్యంలో బుధవారం బైక్ రా ్యలీ నిర్వహించారు. స్థానిక భీమేశ్వర గార్డెన్ నుండి తిప్పాపూర్ బస్టాండ్ వరకు చేపట్టిన బైక్ ర్యాలీని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాకముందు తెరాస ప్రభుత్వం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంఐఎం మెప్పుకోసం విమోచన దినోత్సవాన్ని విస్మరించిందన్నారు. బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ స్ఫూర్తిని అమరవీరుల త్యాగాలను మననం చేసుకుంటూ సెప్టెంబర్ 17 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జి గాంగాడి మోహన్‌రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.



# దళిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం

**- టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

దళిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న అన్నారు. మండలంలోని గండిలచ్చపేట గ్రామానికి చెందిన కత్తెర పుష్పలకు దళితబంధు యూనిట్లో మంజూరైన ఫోటో స్టూడియోను తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, నేతలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత కుటుంబాల అభివృద్ధి కోసం దళితబంధు అందజేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా తంగళ్లపల్లి మండలం నుండి గండిలచ్చపేట గ్రామాన్ని ఎంపికచేసి 30 మంది లబ్ధిదారులకు దళితబంధు యూనిట్ను కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, నేతలు రాంలింగారెడ్డి, పడగల రాజు, అంకారపు రవీందర్, లచ్చిరెడ్డి, సిద్దన్న, బండి జగన్, మల్లికార్జున్, కోడం రమేష్, శ్రీశైలం, మల్లయ్య తదితరులు ఉన్నారు.



# పవర్‌లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పద్మశాలి సంఘం నేతలు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

తంగళ్లపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పవర్‌లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన గూడూరి ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నేతలు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపెల్లి ఆనందం, ఉపాధ్యక్షులు భీమని అశోక్, కోడం రమేష్, సాంస్కృతిక కార్యదర్శి సామల రమేష్, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, యూత్ అధ్యక్షులు మచ్చ శ్రీను, సలహాదారులు బండి జగన్, నూలుగొండ శ్రీనివాస్, అంకారపు మహేష్, ప్రచార కార్యదర్శి బండారి మల్లికార్జున్, కార్యవర్గ సభ్యులు సిరిపురం రమేష్, వెంగళ శ్రీనివాస్, పరికిపండ్ల రమేష్, ఎల్లం రాంనారాయణ, పాల్గొన్నారు.



# దేశానికి అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని అందించిన గొప్ప నాయకుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**- నూతన పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం పట్ల హర్షం**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

దేశానికి అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని అందించిన గొప్ప నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును నూతన పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని నిండు చట్ట సభల సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల మంత్రి కేటిఆర్ ఆ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ విదేశాల్లో అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని వారి పార్లమెంట్‌లో అంబేద్కర్ ఫోటోను పెట్టి గౌరవిస్తున్నారన్నారు. ఇదేవిధంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సీఎం కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని ఏకగ్రీవ అసెంబ్లీ తీర్మానాలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి నూతన పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టి వారి చిత్తశుద్దిని నిరూపించుకోవాలని అన్నారు. అంబేద్కర్ పేరును పార్లమెంట్‌కు పెట్టాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజారాం, కొమ్ము బాలయ్య, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, దళిత నాయకులు సిలివేరి చిరంజీవి, సర్పంచులు పర్శరాములు, పుణ్య న్యాయక్, చంద్రమౌళి, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ డబ్బాతో నిరసన తెలిపిన మహిళను పరామర్శించిన బీఎస్పీ నాయకులు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

తంగళ్లపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామంలో ఓ కుటుంబం నూతనంగా ఇల్లు నిర్మాణం చేసుకుంటుండగా స్థానిక అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొందరు అధికారులచేత ఇబ్బందులకు గురిచేయగా ఆ కుటుంబానికి చెందిన మ్యాన పద్మ అనే మహిళ పెట్రోల్ డబ్బాతో ఆందోళన చేయగా అట్టి విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి లింగంపల్లి మధుకర్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్‌పార్టీ బృందం వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఇంటి నిర్మాణపరమైన అంశాలను పరిశీలన జరిపిన అనంతరం బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి లింగంపల్లి మధుకర్మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బద్దెనపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపకుండా పోవడం వలన కొందరు నాయకులకు నియంత్రణ కరువై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బద్దెనపల్లి గ్రామంలో పాలకవర్గం ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ యొక్క కుటుంబాన్ని మనోవేదనకు గురిచేస్తున్న వారిని గుర్తించి తక్షణమే చట్టపరమైన, పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని అధికార పార్టీ బాధ్యులను డిమాండ్ చేశారు. స్థానిక మంత్రి కేటిఆర్ స్పందించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని తమ కార్యకర్తలు, నాయకులను నియంత్రణ చేయడంలో కేటిఆర్ విఫలం చెందారన్నారు. ఇకనైనా తమ విధానాలను మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు అన్నల్‌దాస్ భాను, అరుకల రమేష్, చెట్టిపెల్లి నరేందర్ పాల్గొన్నారు.



# పెట్రోల్ డబ్బాతో మహిళ నిరసన

**- టిఆర్ఎస్ నేతలు ఇంటి నిర్మాణం ఆపుతున్నారని ఆవేదన**

**- తమకు న్యాయం చేయాలని వేడుకోలు**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



తంగళ్లపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ తమ ఇంటి నిర్మాణ విషయంలో తెరాస నాయకులు ఇబ్బందులకు గురిచేస్తూ ఇంటి నిర్మాణ పనులు జరగకుండా అధికారులకు ఫోన్ చేసి తమను వేధిస్తున్నారంటూ సదరు మహిళ పెట్రోల్ డబ్బాతోనిరసకు దిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లు నిర్మాణం మొదలైనప్పటి నుండి గ్రామానికి చెందిన ఓ టిఆర్ఎస్ నేత మమ్మల్ని ఇల్లు నిర్మాణం చేసుకోకుండా అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. ఇదివరకే ఒకసారి ఇల్లు కూలగొట్టారని బాధితురాలు తమ బాధను వ్యక్తం చేసింది. ఎవరికి ఏ అన్యాయం చేశామని భోరున విలపించింది. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకొంది.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*రుద్రంగి, ప్రభాతవార్త :*

వేములవాడ నియోజకవర్గంలో త్వరలో జరగబోయే జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఆద్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మోహన్ గోలి అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన యువత డాక్టర్ గోలి మోహన్‌ను కలిసి మేము కూడా జాబ్ మేళాలో పాల్గొంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్



డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ యువత రాబోయేతరానికి భవిష్యత్తు మార్గదర్శి కావాలని, కులమతాలకు సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ జాబ్‌మేళాలో పాల్గొనే విధంగా అందరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లి గంగాధర్, గడ్డం మనోజ్, గుగ్గిళ్ల తిరుపతి, పల్లి భూమేష్, రవి, అంబటి శ్రీధర్, నిశాంత్, ఇప్ప మహేష్ పాల్గొన్నారు.

# నులిపురుగు నివారణపై అవగాహన

*రుద్రంగి, ప్రభాతవార్త :*

రుద్రంగి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నులి పురుగు నివారణపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. మండలంలోని విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీపై చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎంపీడీవో, ఎంఈవో, మెడికల్ ఆఫీసర్ పావని, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం..స్వయం ఉపాధిపై ప్రత్యేక దృష్టి

### - ప్రతిమ ఫౌండేషన్ అధినేత వికాస్‌రావు

**చందుర్తి, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజల ఆరోగ్యం, యువత స్వయం ఉపాధిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్దజల కేంద్రాన్ని బుధవారం ప్రతిమ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని వికాస్‌రావు ప్రారంభించారు. గ్రామంలో శుద్దజల సమస్యను చెన్నమనేని వికాస్ దృష్టికి గ్రామ ప్రజలు తీసుకురాగా స్పందించి ఉచిత మంచినీటి శుద్దజల కేంద్రాన్ని అందజేశారు. ఈ శుద్దజల కేంద్రాన్ని చెన్నమనేని వికాస్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ అనేక రకాల జబ్బులకు కలుషిత తాగునీరే కారణమని, త్రాగేనీరు శుద్దజలమై ఉండాలని, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ మంచినీటి శుద్దలజ కేంద్రాన్ని గ్రామ ప్రజలకు అందించడం జరిగిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అందుకే మా ఫౌండేషన్ నుండి మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వారి జీవనోపాధి కి సహకరిస్తున్నామన్నారు. యువత రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లకు కూడా సహకరిస్తామన్నారు. రైతులు ఏకమై పండించిన పంటలకు ధర నిర్ణయం చేసుకోగలగాలి అంటే రైతులు అంతా కలిసి రైతు ఉత్పాదక సంఘాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలి అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామంలో ఓపెన్ జిమ్, పాఠశాలకు ఫర్నీచర్‌ను సమకూర్చాలని గ్రామస్తులు కోరగా వికాస్ స్పందించారు. ఈ సందర్భంగా వికాస్‌కు గ్రామ ప్రజలు డప్పులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ దీప, జడ్పిటిసి నాగం కుమార్, ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి, దళితమోర్చా మండల అధ్యక్షులు లింగంపల్లి బాబు, నాయకులు మార్త సత్తయ్య, కొండ బాలకృష్ణగౌడ్, మ్యాకల మహిపాల్, అంబాల శ్రీకాంత్, మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు

**చందుర్తి, ప్రభాతవార్త :**

ఐసిడిఎస్, అంగన్వాడీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో కిశోర బాలికలకు రక్తహీనతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వపి ంచారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఎనీమియా పరీక్షలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మలాదేవి మాట్లాడుతూ పోషణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. అలాగే చిరు ధాన్యాలు, ఐరన్ ప్రోటీన్స్, విటమిన్స్, ఆకు కూరలు మంచి పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారి కల్పన, అంగన్వాడీ ఉపాధ్యాయులు భూజ్యోతి, మంజుల, అనసూర్య, ఏఎన్ఎం రమ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## 3అటవీ భూములపై కన్ను...

### - సనుగుల అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున చెట్లు నరికివేత

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం సనుగుల అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున చెట్లను నరికి భూమిని చదును చేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారు. గ్రామ శివారులోని గుపగుట్ట ప్రాంతంలో అటవీ ప్రాంతంలోని టేకుతో పాటు ఇతర చెట్లను నరికి వేస్తూ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత ఆరు మాసాల క్రితం ఇదే ప్రాంతంలో కొంతమంది అటవీ భూమిని కబ్జా చేయగా పత్రికల్లో వార్తలు రావడంతో అధికారులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. మళ్లీ కబ్జా కోరులు అటవీ భూమిపై కన్నేసి చెట్లను నరికి వేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అటవీశాఖ అధికారులు స్పందించి చెట్లను నరికి భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## దహన సంస్కారాలకు ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని చీకోడు గ్రామానికి చెందిన ఓన్నాజిపేట నర్సయ్య మరణించగా అతను కరీంనగర్ డెయిరీ పాలకేంద్రం సభ్యుడై ఉండి ఇన్సూరెన్స్ నియమ నిబంధనలకు అర్హుడైనందున గ్రామంలోని పాలకేంద్రం చైర మ్‌న్ కరెడ్ల మల్లారెడ్డి మృతుడు నర్సయ్య దహన సంస్కారాల కోసం లభించే ఇన్సూరెన్స్ డబ్బులు 5 వేల రూపాయలు మృతుని భార్య లక్ష్మికి అందజేసినట్లు పేర్కొన్నారు. పాల కేంద్రంలో సభ్యులై ఉండి ఇన్సూరెన్స్ నియమనిబంధనలకు లోబడి సభ్యుడు మరణించినట్లయితే ఇన్సూరెన్స్ వర్తిస్తుంది కావున డెయిరీ సభ్యులు గమనించాలని ఈ సందర్భంగా చైర్మన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, డెయిరీ సూపర్‌వైజర్ ప్రసాద్‌రెడ్డి ఉన్నారు.



## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**




మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి పాఠశాల హిందీ పండితులు లక్ష్మణ్‌ను విద్యార్థులు శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఈసరి రవీందర్ మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపించేందుకు హిందీ భాష ఆనాడు దోహదపడినందున గాంధీజి స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం ఎనిమిదవ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుండి ప్రతీయేటా సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, సంధ్యారాణి, సుధాకర్, రాజ్ మహమ్మద్, రమణ, శంకరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం సనుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో బుధశారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ భాష యొక్క ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని హిందీ భాష మధురత్వాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయురాలు కవితను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, హిందీ పండిత్ గుమ్మడి కవిత, ఉపాధ్యాయులు సదానందం, శోభ, తిరుపతిరెడ్డి, సుజాత, తిరుపతి, హన్మాండ్లు, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పవర్‌లూం కార్పోరేషన్ చైర్మన్‌కు సత్కారం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

తెలంగాణ పవర్‌లూమ్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియామకమైన గూడూరు ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పిఎసిఎస్ డైరెక్టర్లు కట్ట బాపూరావు, గన్నే ఆనంద్‌లతో కలిసి టిఆర్ఎస్ పార్టీ నాయకులు జి.శ్రీకాంత్ పాల్గొన్నారు.



# పోడుభూముల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కృషి

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- పోడు భూముల సమస్య పరిష్కారం, అటవీ సంరక్షణపై జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ కమిటి సమావేశం
- హాజరైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

నిర్మల్, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారంతో పాటు అటవీ సంపద, సంరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని అటవీ, పర్యావరణ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న పోడు వ్యవసాయదారులకు సమస్యలపై శాశ్వత పరిష్కారంతో పాటు భవిష్యత్తులో అటవీ సంపద అన్యాక్రాంతం కాకుండా చేపట్టే సంరక్షణ చర్యలపై బుధవారం అరణ్య భవన్‌లో జిల్లాస్థాయి కోఆర్డినేషన్ కమిటి చైర్మెన్‌గా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా, మండలం, గ్రామపంచాయతీ స్థాయిలో కమిటి ఏర్పాటు, కమిటీల బాధ్యత, క్షేత్రస్థాయిలో పోడు భూముల పరిశీలన, అడవులను సంరక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చర్చించారు. అడవులను రక్షించడానికి జిల్లా, మండల, గ్రామపంచాయతీ స్థాయిలో సమగ్రంగా చర్చించి ఏకాభిప్రాయానికి రావడం, అటవీ సరిహద్దులను నిర్దిష్టంగా గుర్తించి భవిష్యత్తులో అటవీ భూమి ఆక్రమణలకు గురికాకుండా సమిష్టి బాధ్యతగా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం, పోడు సాగు ఉన్న భూములపై దాఖలైన క్లేయిమ్‌లను బేరీజు వేయడం, పోడు కోసం ఆక్రమణకు గురైన అటవీ భూమిని అంచనా వేయడం, పోడు సమస్య జిల్లా స్థాయిలో పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలు, వనరులను ఉపయోగించుకోవడం, తదితర అంశాల గురించి మంత్రి వివరించి సందేహాలను నివృత్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన అభ్యర్థులను గుర్తించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. నిరుపేదలైన వారికి న్యాయం జరుగడంతోపాటు అటవీ సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ..సుధీర్ఘమైన పోడు సమస్య శాశ్వత పరిష్కారానికై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించి గిరిజనుల్లో ధైర్యం నింపారని, ఇచ్చిన మాటకు కట్టుబడి జిల్లాస్థాయిలో కోఆర్డినేషన్ కమిటీల ఏర్పాటు చేయాలని ప్రకటించి సీఎం కేసీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఈనెల 11న ప్రభుత్వం జీవో నంబర్ 140 జారీ చేసిందన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ స్పెషల్ పీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియల్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, కోనేరు కోణప్ప, విఠల్‌రెడ్డి, రేఖా శ్యాంనాయక్, దివాకర్‌రావు, ఆత్రం సక్కు, రాథోడ్ బాపురావు, దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్సీ దండె విఠల్, పిసిసిఎఫ్, ఎం.సి పర్గెయిన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త



## రుషి పంచమి వేడుకల్లో బలరాం జాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

బజార్‌హత్నూర్ మండలంలోని టెంబి ( మంజీరాంతాండ)లో ఏర్పాటు చేసిన రుషి పంచమి వేడుకలను శ్రీసంత్ దర్యావ్‌సింగ్ మహారాజ్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ హాజరై దర్యావ్ సింగ్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ మధుర సమాజ ఆధార్య దైవం అయిన శ్రీ సంత్ కాళుబాబ దేవిగా కొలిచే ముచ దేవి యొక్క ఆలయం ముందు దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి తమ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ భక్తిభావంలో పరవశించి పోతారన్నారు. అనంతరం వచ్చిన భక్తులందరికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి ఆహ్వానించినందుకు మహారాజ్, గ్రామస్తులకు, మధుర సమాజ భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ కేవల్‌సింగ్, వైస్ ఎంపీపీ పోరారడ్డి, ఎంపీటీసీ గజానంద్, పీఏసీఎస్ డైరెక్టర్ వినిల్‌కుమార్, పెరుగు సంతోష్, గాజుల రాకేష్, హీరా సింగ్, బత్తిని సుధాకర్, జ్ఞానేశ్వర్, గణేష్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టడం ఎంతో అదృష్టం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

అసెంబ్లీలో భారత దేశ పార్లమెంట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని తీర్మానం ఆమోదం చేసిన సందర్భంగా బుధవారం తలమడుగు మండల కేంద్రంలో దళిత సంఘాల ఐక్యవేదిక, టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ పార్లమెంట్కుఉ నామకరణం పెట్టాలని తీర్మానం ఆమోదం చేయడం మన దేశానికి గర్వకారణం కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేశ్, బోథ్ టీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ చంటి, మహిళా నాయకులు సునితరెడ్డి, రాంబాయి, పల్లవి, దళిత సంఘాల నాయకులు పొచ్చన్న, గంగాధర్ ప్రేమేందర్, గజానంద్, శ్రీకాంత్, రాజశేఖర్, రాజేశ్వర్, సంతోష్, నారాయణ, మున్నా, చందు పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఆదిలాబాద్,ప్రభాతవార్త



తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో బుధవారం యూపీఎస్ పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా నియామకమైన కాంప్లెక్స్ హెచ్ఎం తలమడుగు సి.శ్యాం సుందర్, జడ్పీహెచ్ఎస్, యూపీ ఎస్ రుయ్యాడి గ్రామంలోని పాఠశాల హెడ్‌మాస్టర్ గడ్డం దిలీప్‌రెడ్డి, గర్లను జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వారిని శాలువాతో సత్కరించారు. మండలంలో ఉంటూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొంది నందుకు గర్వంగా ఉందని, ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గణేష్‌రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మి, రాజేశ్వర్ స్థానిక సర్పంచ్ పోతారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రఫిక్ నాయకులు రమేశ్‌రెడ్డి, వెంకన్న యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, మోహన్, ఎస్ఎంసీ చైర్మన్, గంగన్న, ప్రకాష్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర బిజెపి అధికారికంగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో అమిత్‌షా అధ్యక్షతన నిర్వహించతలపెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ విశిష్టతను తెలంగాణ ప్రజలందరికి తెలిసే విధంగా బుధవారం రోజున బిజెవైఎం ఆద్వర్యంలో బిజెపి జిల్లా కార్యాలయం నుంచి తెలంగాణ అమరవీరుల శృతివనం వెయ్యి ఉరుల స్థూపం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఇందులో బిజెపి జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, బిజెవైఎం జిల్లా అద్యక్షుడు ఒడిసెల అర్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనుముల శ్రావణ్‌కుమార్, కుమ్మరి వెంకటేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమల్ నయన్, జిల్లా కార్యదర్శి కొరిపెల్లి శ్రావణ్‌రెడ్డి, ఒడిసెల శ్రీనివాస్, అంజికుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడఉ సాదం అరవింద్, అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రావణ్, గిల్లి విజయ్, సుధాకర్, నరేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

**- సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ ఈ చంద్రమౌళి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో సీసీఎస్ ఇన్స్ పెక్టర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నిర్వహించారు. ఉదయం స్థానిక ప్రభుత్వ డిగ్రీ, లిటిల్ స్టార్ హై స్కూల్‌లో ఏహెచ్‌టీయూ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, సైబర్ క్రైమ్, బాల కార్మికులు, వీధి పిల్లలు, బిచ్చగాళ్ల పిల్లలపై పిల్లల కిడ్నాపింగ్ అక్రమంగా దత్తత తీసుకోవడం, హ్యూమన్ ట్రాఫికింగ్ ఉమెన్ హెల్ప్ లైన్ 181 , చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100 యొక్క ప్రాముఖ్యత తదితర అంశాలపై సమగ్రంగా అవగాహనను ఇరు కళాశాలలు, పాఠశాల విద్యార్థులకు పూర్తి అవగాహనను కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయం

ముధోల్,ప్రభాతవార్త

పార్లమెంట్‌కు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మాణం పెట్టడం అభినందనీయమని అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. బుధవారం కుంటాల మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం సి స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతీ రాష్ట్రం తమ అసెంబ్లీలో ప్లామెంట్ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టే విధంగా తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి తీర్మాణం కాపిలు పంపి ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు మాగ్గిడి డిగంబర్, జిల్లా నాయకులు పెంట దశరథ్, చాకేటి లస్మన్న, మండల అధ్యక్షుడు పురుషక్షం, బహుజన నాయకులు మల్లేష్ గౌడ్, మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కారయదర్శి శివకుమార్, భారతీయ బౌద్ధ వమాసభ మండల అధ్యక్షులు సాయి, తదితరులు పాల్గొన్నారు.



కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



## డాక్టర్ వేణుగోపాలకృష్ణకు ఘన సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

టియూడబ్ల్యూజె(ఐజెయు) ఆధ్వర్యంలో డాక్టర్ వేణుగోపాలకృష్ణను నిర్మల్ పట్టణంలోని స్థానిక ఐబిలో శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు రవీంధర్ మాట్లాడుతూ.. డాక్టర్ వేణుగోపాలకృష్ణ రోగులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. కరోనా సమయంలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ కరోనా వారియర్‌గా ప్రజలకఉ చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం డాక్టర్ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంఘం తరపున జర్నలిస్టులు సన్మానించడం గొప్ప అనుభూతినిస్తుందని అన్నారు. జర్నలిస్టులు సన్మానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకగారి భూమయ్య, రాచమల్ల రాజశేఖర్, గాండ్ల శేఖర్, వకులాభవరణం, ప్రశాంత్, దేగామ యోగేష్‌కుమార్, సట్ల హన్మాన్లు, తదితరులు పాల్గొన్నారు.

## 23న టీయూడబ్ల్యూజె ఐజెయు నిర్మల్ జిల్లా మహాసభలు

### - మహాసభల నిర్వహణ కమిటి అధ్యక్షులు వెంకగారి భూమయ్య

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

టీయూడబ్ల్యూజె ఐజెయు నిర్మల్ జిల్లా మహాసభలు ఈనెల 23వ తేదిన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు మహాసభల నిర్వహణ కమిటి అధ్యక్షులు వెంకగారి భూమయ్య తెలిపారు. ఈ మేరకు నిర్మల్‌లోని ఐబీలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఈనెల 18వ తేదిన మహాసభల నిర్వహణకు మొదట నిర్ణయించినప్పటికీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు 23వ తేదికి మార్చినట్లు ఆయన పేర్కొన్నారు. యూనియన్ సభ్యులంతా ఇట్టి విషయాన్ని గ్రహించి మహాసభల విజయవంతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మహాసభలకు ఐజెయు అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డితోపాటు టియూడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి అలీతోపాటు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా మహాసభల నిర్వహణ కమిటి సభ్యులు వకుళాభవరణం ప్రశాంత్, గాండ్ల రాజశేఖర్, సట్ల హనుమాండ్లు, దేగామ యోగేష్, రషీద్ ఆలాం తదితరులు ఉన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మహాసభల కమిటి అధ్యక్షులు వెంకగారి భూమయ్య

## వీఆర్ఏల క్రమబద్ధీకరణను ప్రభుత్వం ఆపివేయాలి

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండలంలో కొద్ది రోజులుగా చేస్తున్న వీఆర్‌ల్ర సమ్మెలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలిపివేయాలని వీఆర్ఏల వాటాబందులుగా ఉన్న సహాయకులు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరిస్తే మేము అనేక రకాలుగా నష్టపోతామని పాత క్రమబద్ధీకరణ లో ఉండాలని బుధవారం మండలంలోని డిప్యూటి తహసీల్దార్ గంగాధర్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో అన్ని గ్రామాలకు చెందిన వీఆర్ఏ సహాయకులు (వాటా సిబ్బంది ) అందరూ పాల్గొన్నారు.



## మరో అవార్డును సొంతంచేసుకున్న మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మెన్ ఆంజనేయులు

లోకేశ్వరం, ప్రభాతవార్త

దాతల సహకారంతో పలురకాల సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఇప్పటికే జాతీయస్థాయిలో నేషనల్ లివింగ్ లెజెండ్, విలియం షేక్స్పియర్, మదర్ థెరిస్సా, అబ్దుల్ కలాం, సర్వేపల్లి రాధాకృష్ణ, ఉగాది పురస్కారం, తదితర అవార్డులను సొంతం చేసుకుని విజయాల పరంపరను కొనసాగిస్తున్న మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మెన్ ఎం.ఆంజనేయులు మరో అరుదైన జాతీయస్థాయి అవార్డును అందుకున్నారు. లోకేశ్వరం మండలంలోనఇ ధర్మోరా గ్రామానికి చెందిన ఒక పేదరైతు కుటుంబంలో జన్మించిన ఎం.ఆంజనేయులు గత 12 సంవత్సరాలుగా మా అమ్మానాన్న ఫౌండేషన్, ఫుడ్‌బ్యాంక్ భైంసా సంస్థలను స్థాపించి నిస్వార్థంతో నిర్విరామంగా పగలనక, రాత్రనక ఎందరో అనాధలకు, వృద్దులకు వసల కూలీలకు ఆహారం, ఆరోగ్యం, వస్త్రాల రూపంలో సేవలందిస్తున్న నేపత్యంలో జాతీయస్థాయి బెస్ట్ సోషల్ సర్వీస్ మ్యాన్ అవార్డుకు ఎంపిక చేసినట్లు స్ఫూర్తి సర్వీస్ సొసైటి చైర్మెన్ డాక్టర్ రమేష్ పేర్కొన్నారు.

## ఉపాధ్యాయిని మృతికి సంతాపం

ముధోల్,ప్రభాతవార్త



బాసరలోని శ్రీ నాగభూషన విద్యాలయంలో 2000-2002 వరకు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన దయాలొల్ల ప్రశాంతి ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతిచెందారు. బుధవారం నాగభూషణ విద్యాలయ విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది 2004-05 పదో తరగతి బ్యాంచ్ మిత్రులు ప్రగాఢ సంతాపం తెలిలి ఐదు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆమె ఆత్మకి శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థించారు.

# నిర్మల్ వార్త

## చెరువు కట్టను పరిశీలించిన ఏఈ, సర్పంచ్

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండలంలోని గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తిరుపెల్లి గ్రామానికి చెందిన చెరువు కట్ట కోతకు గురికావడం జరిగింది. దీనిని పరిశీలించిన సర్పంచ్ కృష్ణారెడ్డి ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందజేశారు. దినితో అధికారులు అక్కడికి చేరుకొని కట్టను పరిశీలించి మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, ఏఈ మధుకర్, నాయకులు బొమ్మెన రవి, రాజేశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



## ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ

లక్ష్మణచందా ,ప్రభాతవార్త

మండలంలోని తిరుపెల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను వృద్ధులకు, వికలాంగులకు బుధవారం తిరుపతి గ్రామ సర్పంచ్ కోరిపెల్లి కృష్ణారెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ లింగన్న, వార్డు సభ్యురాలు బొమ్మన ముత్తవ్వ, నాయకులు బొమ్మెన రవి, ప్రవీణ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తున్న గడ్డం సత్యపాల్‌రెడ్డి ఇటీవల రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారు. బుధవారం రోజు సత్యపాల్‌రెడ్డిని నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురాం, కళాశాల ప్రిన్సిపాల్ కందూరి శంకర్, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాధికారి పరశురామ్ మాట్లాడుతూ.. మన జిల్లా నుండి రాష్ట్రస్థాయి అవార్డు పొందడం మన జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కందూరి శంకర్ మాట్లాడుతూ.. మన కళాశాల తెలుగు అధ్యాపకులు ఈ అవార్డు పొందిన శుభసందర్భంగా అభినందనలు తెలుపుతూ ఈ అధ్యాపకుని సేవలు ఎంతో విలువైనవని, వీరిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అప్పుడే విద్య అందించిన గురువులకు మీ చదివిన కళాశాలకు మంచి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జాదవ్ రవికిరణ్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతకు సన్మానిస్తున్న దృశ్యం

మంచిర్యాల వార్త

# ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం మాట్లాడుతూ హిందీ బాషా లేనట్లయితే మన దేశంలో ఏ ఉద్యోగమైనా , వ్యాపారమైనా భాష అనేది మనిషి జీవితంలో ఎంత అవసరమో వివరించారు. విభాగ అధ్యక్షుడు డి. జనార్ధన్ మాట్లాడుతూ హిందీ భాష దినోత్సవం జరుపుకోవడల గురించి హిందీ భాషను మన దేశంలో కాకుండా ఇతర దేశాలలో కూడా 170 విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోని భాషలన్నింటిలోను హిందీ నాల్గవ స్థానంలో నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టి. దత్తాత్రేయ, రాజు, రాజేశ్వర్, దేవేందర్‌రెడ్డి, కృష్ణవేణి, వెకంటేశ్వర్లు, శారద, టెమ్మాజి, వమేష్, ప్రేమ్, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో బుధవారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ బాష అధ్యాపకుడు అశోక్‌నుని కళాశాల అధ్యాపకులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు హిందీ మెటిరియల్ ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ ఆసిఫ్, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ రవి, అమిరున్నిస, జయంతి, ఆనందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







హిందీ బాష అధ్యాపకుడిని సన్మానిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది, కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్, అధ్యాపకులు




# మెస్, కాస్మోటిక్స్ పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలి

**- టీఏవీఎస్ జిల్లా అధ్యక్షులు బైరి సోమేశ్**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్, కుట్టు చార్జిలను పెంచాలని టీఏవీఎస్ జిల్లా అధ్యక్షులు బైరి సోమేశ్ అన్నారు. తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అధ్యయన యాత్ర (జీపుజాత) బుధవారం తలమడుగు మండలానికి చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, సంక్షేమ హాస్టల్స్, కళాశాల సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఈ సమస్యలను జిల్లా వ్యాప్తంగా ఉన్న వాటిని సమగ్రంగా అధ్యయనం చేసేందుకు ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం టీఏవీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో టీఏవీఎస్ జిల్లా అధ్యక్షులు బైరి సోమేశ్, కార్యదర్శి ఆత్రం కిష్టన్న, ఉపాధ్యక్షుడు మడావి నాగోరావ్, మెస్రం నర్మదా, కల్పన, వెట్టి రాము, అర్జున్, కనకవలుకు, ఈశ్వర్, నగేష్, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆరోగ్యంపై దృష్టిసారించాలి : ఏఎన్ఎం సునీత

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**



అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు, గర్భం దాల్చిన మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏఎన్ఎం సునీత అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో గర్భిణీలకు, చిన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి టీకాలను, నెలసరి ఇంజక్షన్లను ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రతీ బుధవారం నిర్వహించే మెడికల్ క్యాంపును గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని, కరోనా టీకాను తీసుకోని వారిని గుర్తించి మొదటి దశ, రెండవ దశ వ్యాక్సిన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నంద, స్వప్న, గర్భవతులు, బాలింతలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను గురువారం 15వ తేదీన జయపద్రం చేయాలని డీఎంహెచ్ఓ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుండి 19 ఏళ్ల లోపు పిల్లందరికి ఆల్‌బెండాజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1లక్ష71వే671 మంది పిల్లలు ఉన్నారని వీరిని గుర్తించి మాత్రలు వేయించేలా సిబ్బంది చూడాలని సూచించారు. 1-2 పిల్లలకు సగం మాత్ర, 2-19 సంవత్సరాలలోపు పిల్లలకు 1 మాత్ర వేసుకోవాలని తెలిపారు. ఈ మాత్రలను వేసుకోవడం ద్వారా నులిపురుగుల నివారణకు తోడ్పడుతుందని పిల్లలలో నులి పురుగుల సమస్యతో ఎదుగుదల లోపం, బుద్ధిమాధ్యం, రక్తహీనత, నీరసం,ఏకాగ్రత లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఈ మాత్రలు ప్రతీ ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ మాత్రలను భోజనం చేసిన తర్వాతనే వేసుకోవాలని సూచించారు.

# 16న జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

**- ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డివో, సీఐ**

**ముధోల్,ప్రభాతవార్త**

ఈనెల 16న తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను జరుపుకోవడానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని భైంసా ఆర్డివో లోకేశ్వర్ రావు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో ఈనెల 16న నిర్వహించే సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం భోజన ఏర్పాటులకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలన్నారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించిన అనంతరం క్రీడా మైదానంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి లోపాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుందర్, సీఐ వినోద్‌రెడ్డి, ఎస్ఐ తిరుపతి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





# వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్, అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయిలతో కలిసి వేడుకల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 16 నుండి 18 వరకు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషిచేయాలని సూచించారు. ఈ నెల 16న జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ భాగస్వాములయ్యే విధంగా రూట్ మ్యాప్ తయారు చేసుకుని 15వేల మందితో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీ సుభాష్ చంద్రబోష్ విగ్రహం నుండి నూతన కలెక్టరేట్, కుమ్రం భీం చౌరస్తా మీదుగా 5 రూట్‌లలో ర్యాలీ నిర్వహించి పీటిజి పాఠశాల మైదానికి చేరుకునే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ర్యాలీలో పాల్గొన్న వారందరికి భోజన ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. అదే విధంగా కాగజ్‌నగర్ కేంద్రంలో మార్కెట్ యాడ్ లేని పక్షంలో ఎస్పీయం మైదానంలో సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీని కోసం జిల్లా కేంద్రంలో పీటిజి పాఠశాల మైదానంను సిద్ధం చేయాలని ఆదేశించారు. నియోజకవర్గాలో నిర్వహించే కార్యక్రమాలకు మండల కేంద్రాల నుండి 7వ తరగతి ఆపై చదివిన వారిని బస్సుల ద్వారా తరలించాలని దీని కోసం 45 బస్సులు కేటాయించాలని సూచించారు. 17వ తేదీన జిల్లా కేంద్రంలో జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని 18న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సాయంత్రం 5 గంటలకు జిల్లా కేంద్రంలోని ఆదివాసి భవనంలో సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పి అచ్చేశ్వర్‌రావు, డీఆర్‌ఓ సురేష్, డీఆర్‌డిఓ సురేందర్, డీపిఓ రమేష్‌తో పాటు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆసిఫాబాద్‌లోని సఖీ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాలు, మహిళా సమస్యలపై సఖీ కేంద్రం నిర్వహణ అధికారి సౌజన్య అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతంలో అవగాహన లేకపోవడం వలన బాల్య వివాహాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని సూచించారు. విద్యార్థినులు ఏమైనా సమస్యలు కలిగి ఉన్నట్లయితే సఖీ కేంద్రాన్ని సంప్రదించినట్లయితే తగిన సహాయం అందించనున్నట్లు తెలిపారు. అనంతరం సఖీ కేంద్రం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు వ్యాస రచన, ఉపాన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం, అధ్యాపకులు రాజేశ్వర్, జనార్ధన్, కృష్ణవేణి, శారద, సఖీ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**- మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి ఎస్ రాము**

తిర్యాని, ప్రభాతవార్త



తిర్యాని మండలంలోని పాఠశాలల్లో ఫౌండేషన్ అండ్ లిట్రసి న్యూమరిక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తిర్యాని మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి తిర్యాని జెడ్పిఎస్ఎస్ కాంప్లేక్స్ ప్రధానోపాధ్యాయులు సెద్మకి రాము ఉపాధ్యాయులను కోరారు. బుధవారం స్థానికి విద్యావనరుల కేంద్రంలో మండల పరిషత్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఇటీవల తిర్యాని మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు ఎస్ విజయ్ రావు గుండే పోటుతో మృతి చెందగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఉపాధ్యాయులు రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రత్యేక అధికారి రాము మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్‌కు సంబంధించి అన్ని రికార్డులను నిర్వహించాలని అలాగే ఉపాధ్యాయులు శిక్షణ తీసుకున్న విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆశించిన నైపుణ్యాలను పెంపోందించేందుకు కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత విద్యాశాఖ రూపోదించిన ఆప్‌లో ఖచ్చితమైన సమాచారాన్ని అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ సమాచారాన్ని మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అధికారులు మానిటరింగ్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, సిఆర్పీలు, తదితరులు పాల్గోన్నారు.

# ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

**– డిప్యూటి తహసీల్దార్ ఎంఎ ఆసిఫ్**

ముధోల్, ప్రభాతవార్త

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ముధోల్ డిప్యూటి తహసీల్దారన ఎంఎ ఆసిఫ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్‌లో బీఎల్ఓలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటరు ఆధార్ కార్డు నెంబర్ నమోదు చేసుకున్నారు. ప్రజలు తమ వంతు బాధ్యతగా బీఎల్ఓలకు ఆధార్ కార్డు నెంబర్ ఇవ్వాలని సూచించారు. గ్రామంలోని ప్రతీ వార్డులో బీఎల్ఓలు ఇంటింటికి తిరుగుతూ ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసి కార్యక్రమంలో పాల్గొంటున్నారని వెల్లడించారు. నిర్దేశించిన గడువులోగా ఓటరు కార్డు అనుసంధానం పూర్తి అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# 9నెలల వేతనాలు వేతనాలు చెల్లించాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త



ఎస్సీ అభివృద్ధిశాఖ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు తక్షణమే వేతనాలు విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమశాఖ వసతిగృహాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు తొమ్మిది నెలలుగా వేతనాలు రావడం లేదని దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలనీ వేతనాలతో పనిచేసే ఈ కార్మికులకు సకాలంలో వేతనాలు రాకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు ,ప్రజా ప్రతినిధులు కార్మికులను దృష్టిలో ఉంచుకుని పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, ఈపీఎఫ్ ప్రతీ నెల చెల్లించాలని పలు డిమాండ్ చేశారు. ఈ కాంృక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు సత్య శ్రీ, లత, కవిత, శారద, సంగీత, రాజాగౌడ్, మాలిక్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాయకులు కళ్యాణ, తదితరులు పాల్గొన్నారు.



# 16న నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**- ప్రతీ నియోజక వర్గంలో 15వేల మందితో భారీ ర్యాలీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను పురస్కరించచుకొని ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో ఈ నెల 16న నిర్వహించే భారీ ర్యాలీఓల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును భోజన ఏర్పాట్లను డిసిపి సిహెచ్.రూపేష్, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి కలెక్టర్ పర్యవేక్షించారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 15వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాలతో ప్రతి ర్యాలీలో 10వేల జాతీయ పతకాలతో జాతీయ భావం పెంపొందే దిశగా ఉపయోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ సందర్శించి ర్యాలీ అనంతరం నిర్వహించే భోజనం కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. భోజన సమయంలో ఎలాంటి ఇబ్బంద కలగకుండా అధిక సంఖ్యలో కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, కౌంటర్ వద్ద ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ సందర్శించి ర్యాలీ అనంతరం నిర్వహించే భోజన కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. భోజన సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధిక సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని, కౌంటర్ వద్ద ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పెద్దపల్లిలో ఐటిఐ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు, రామగుండం నియోజక వర్గంలో గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు, మంథని నియోజక వర్గంలో పెట్రోల్ బంక్ చౌరస్తా నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 16 నుంచి 18 వరకు నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్య వజ్రోత్సవాల కార్యక్రమాలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. డిఆర్‌డిఓ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ సిహెచ్.తిరుపతి, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ట్రాన్స్‌జెండర్‌లు సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలి





**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ట్రాన్స్‌జెండర్‌లు సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలని రాష్ట్ర బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు రాష్ట్ర బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ గుర్తింపు కార్డులను అందించారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు రోడ్లపై బిక్షాటన చేయరాదని అన్నారు. వారికి ఒక్కొక్కరికీ 10 కిలోల బియ్యం ఇప్పిస్తామని, ఎస్సీ వర్గానికి చెందిన వారికి దళితబంధు పథకాన్ని అమలు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ వినోద్‌కుమార్, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, మానకొండూర్, చొప్పదండి, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, జాయింట్ కలెక్టర్లు శ్యాం ప్రసాద్‌లాల్, గరిమ అగర్వాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాట్సల్ టొప్పొ, సిడబ్ల్యూసి చైర్మన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కె.సబితా కుమారి, ఏసిపి మదన్‌లాల్, డిసిపివో శాంత పాల్గొన్నారు.

# బిజెపితో దేశానికి ప్రమాదం

**- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**- వెలిచాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**రామడుగు, ప్రభాతవార్త:** బిజెపి పార్టీతో దేశానికి, రైతులకు ప్రమాదమని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని వెలిచాల గ్రామంలో 1.06 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి ప్రారంభించి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజలు మెచ్చిన నేతలు ఇద్దరేనని, అందులో ఒకరు ఎన్టీఆర్ మరొకరు కేసీఆర్ అని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో పెన్షన్లు ఆరువందల రూపాయలకు మించి ఇవ్వడం లేదని, పైగా కరెంటు కోతలు ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో రైతుల వ్యవసాయ బావులకు కరెంటు మీటర్లు పెట్టాలని తీవ్రస్థాయిలో ఒత్తిడి చేస్తే తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు రైతులకు నష్టం కలిగించే విధంగా కరెంటు మీటర్లు పెట్టడం కుదరదని తెగేసి చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రైతాంగం భూములు సస్యశ్యామలం అయ్యాయని, ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని మండిపడ్డారు. వెలిచాల గ్రామం అభివృద్ధిలో ఉందని, ఇలాగే అన్ని గ్రామాలు ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా ఫంక్షన్‌లలో ప్రతి నెల వెలిచాల గ్రామానికి 17 లక్షలు వస్తున్నాయని, అదే విధంగా రైతుబంధు పథకం ద్వారా ఇప్పటివరకు వెలిచాల గ్రామానికి తొమ్మిది కోట్లు మంజూరయ్యాయని నివేదిక చదివి వినిపించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చెప్పే పిట్ట కథలు తుపాకి రాముడి మాటలను మరిపించేలా ఉన్నాయని, బీజేపీ పాలిత రాష్ట్రాలలో తనతో కలిసి పాదయాత్ర చేస్తారా? అని మంత్రి సవాల్ విసిరారు. ఎంపిగా గెలిచిన తర్వాత బండి కరీంనగర్ జిల్లాకు ఇప్పటివరకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయించడంలో బండి సంజయ్ పూర్తిగా విఫలమయ్యారని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ సంధర్బంగా చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి 50 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరగా వెంటనే తనవంతుగా నియోజకవర్గ అభివృద్ధికి 25 కోట్లు, వెలిచాల గ్రామ సీసిరోడ్ల నిర్మాణం కోసం 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా పరిషత్ సీఈవో ప్రియాంక, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సర్పంచ్ వీర్ల సరోజన, ఎంపీపి కవిత, సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ మార్కొండ లక్ష్మి, వివిధ శాఖల అధికారులున్నారు.



# గ్రూప్ 3, గ్రూప్ 4 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ పెద్దపల్లి బిసి స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో గ్రూప్ 3, గ్రూప్ 4 పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా బిసి సంక్షేమ అధికారి రంగారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న బిసి స్టడీ సెంటర్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7386126958 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# పాఠశాలల్లో కృత్యాధార బోధనకు పెద్దపీట వేయాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** విద్యార్థులలో పాఠశాల స్థాయిలోనే శాస్త్రీలయ అభిరుచిని, పరిశీలనాత్మక దృక్పథాన్ని వారిలో పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉందని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి అన్నారు. బుధవారం పెద్దపల్లి ఇండియన్ మిషన్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జీవశాస్త్రం, బౌతికరసాయన శాస్త్రం, గణితశాస్త్ర ఉపాధ్యాయులకు సంచార ప్రయోగశాల నిమిత్తం నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యశాలను డిఇవో ప్రారంభించారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృత్యాధార బోధనతో కూడిన గుణాత్మక విద్యను, పాఠశాలల్లో ప్రయోగాలకు పెద్దపీట వేయాల్సిన అవసరముందన్నారు. గతేడాది జిల్లాలోని 122 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కలెక్టర్ ప్రత్యేక చొరవతో సంచార ప్రయోగశాల కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం తద్వారా పదోతరగతిలో మెరుగైన ఫలితాలు జిల్లాలో సాధ్యమైనట్లు ఈ సంధర్బంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్‌రావు, విషయ నిపుణులు ఎం.నరేష్, జి.అంజన్ కుమార్, ఎస్.కృష్ణ, సి.హెచ్.మల్లేష్, పి.సురేందర్, పి.హరి ప్రసాద్, కె.అనిల్ కుమార్ పలువురు ఉపాధ్యాయులున్నారు.

# హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపణలు అవాస్తవం

**- నిబంధనల మేరకే గన్ లైసెన్స్‌లు ఇచ్చాం - సిపి సత్యనారాయణరావు**



**హుజూరాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చాలా మందికి గన్ లైసెన్స్‌లు ఇచ్చామని ఆరోణలు పూర్తిగా అవాస్తవమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోలినేని సత్యనారాయణరావు తనకు మావోయిస్టుల నుండి ప్రాణహాని ఉందని గన్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోగా విచారణ చేసి గన్ లైసెన్స్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. జమ్మికుంట కొత్త మార్కెట్ యార్డులో 2004 ఫిబ్రవరి 7వ తేదీన సత్యనారాయణరావుపై నిషేదిత మావోయిస్టులు ఆరు రౌండ్ల కాల్పులు జరుపగా నాలుగు చోట్ల తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో కింద పడిపోగా మార్కెట్ సిబ్బంది ఆయనను ఆసుపత్రిలో చేర్పించారని, ప్రస్తుతం ఒక రౌండ్ అతని వెన్నెముకలోనే ఉందని తదితర విషయాలపై విచారణ చేసిన తర్వాతనే అతనికి గన్ లైసెన్స్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ఇల్లందకుంట ఎంపిపి భర్త సరిగొమ్ముల వెంకటేశం అనే వ్యక్తికి మావోయిస్తులు, ప్రత్యర్థుల నుండి ప్రాణహాని ఉందనిగన్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోగా విచారణ చేసి లైసెన్స్ ఇచ్చామని తెలిపారు. విచారణలో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు, సానుభూతి పరులు అతనికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి అయినందున అతడు ఎదగకుండా అంతం చేయడానికి చూస్తున్నారని తెలియడంతో నిబంధనల మేరకు గన్ లైసెన్స్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఈ ఇద్దరికి మాత్రమే గన్ లైసెన్స్‌లు ఇచ్చామని, ఒక్క అప్లికేషన్ కూడా రాలేదని ఆయన తెలిపారు. గన్ లైసెన్స్‌ను ఎవరైనా తప్పుగా ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇల్లందకుంట ఎంపిపి భర్త వెంకటేశం తన లైసెన్స్డ్ వెపన్‌ను ప్రొఫెసర్ జయశంకర్‌కు చిత్రపటానికి పూల మాల వేస్తున్న సమయంలో అందరికి కనిపించే విధంగా పెట్టుకున్నాడని మా దృష్టికి వచ్చిందని, దీనిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎసిపి వెంకట్‌రెడ్డి, టౌన్ సిఐ శ్రీనివాస్‌తో పాటు డివిజన్‌లో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.